



ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక






ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:230 సోమవారం ,13-10-2025 పేజీలు : 8 వెల: 3/-


LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## అక్టోబరు 14న

# ఒక చారిత్రక ఒప్పందం..

### నకిలీ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం

ఏపీ లో తీవ్ర కలకలం సృష్టిస్తున్న ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు సిఎం చంద్రబాబు ఆదివారం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ఈ బృందానికి నేతృత్వం వహిస్తారని సిఎం స్పష్టం చేశారు. ఆదివారం నాడు మీడియా సమావేశంలో నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు రూపొందించిన ఒక ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించిన అనంతరం చంద్రబాబు ఈ కీలక ప్రకటన చేశారు. సిట్ సభ్యులుగా ఐపీఎస్ అధికారులు రాహుల్ దేవ్ శర్మ (ఎక్సైజ్ శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్), కె. చక్రవర్తి (సీఐడీ ఎస్పీ), మల్లికా గార్గ్ (ఆర్టీజీఎస్)లను నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు ఎక్సైజ్ శాఖ నుంచి ఈ అంశంపై పూర్తి అవగాహన ఉన్న ఒక నిపుణుడిని కూడా బృందంలో చేర్చుతామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సిఎం కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. నకిలీ మద్యం కేసులో దిగ్భ్రాంతికి గురిచేసే నిజాలు ఉన్నాయని, వాటిని త్వరలోనే బయటపెడతామని అన్నారు. "ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారు ఆఫ్రికాలో నేర్చుకుని ఇక్కడ అమలు చేస్తున్నారు" అని చంద్రబాబు ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న సూత్రధారులను, వారి కార్యకలాపాలను పూర్తిగా వెలికితీసేందుకే సిట్ దర్యాప్తుకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.



**అమరావతి ,అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్)**

ఏపీ అభివృద్ధి ప్రస్థానంలో ఒక చారిత్రక అధ్యాయం ప్రారంభం కానుందని, టెక్నాలజీ దిగ్గజం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14న కీలక ఒప్పందం కుదుర్చుకోనుందని సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఇది తన రాజకీయ జీవితంలోనే ఒక అపూర్వ ఘట్టమని ఆయన అభివర్ణించారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలోకి గూగుల్ సంస్థ పెట్టుబడులు తీసుకురానుందని, దీని ఫలితంగా విశాఖపట్నం దేశంలోనే అతిపెద్ద డేటా హబ్‌గా రూపాంతరం చెందనుందని తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతిన్నదని, ఇప్పుడు దానిని పునర్నిర్మించి పెట్టుబడులకు స్వర్గధామంగా మారుస్తున్నామని అన్నారు. ఒకవైపు డేటా సెంటర్, మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యం అందించేలా కరిక్యులమ్‌ను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కొందరు అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం ఒక ఫ్యాషన్‌గా మారిందని, ఇది మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు నవంబర్‌లో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**కల్తీ మద్యంపై ఉక్కుపాదం.. 'సురక్షా యాప్' ఆవిష్కరణ**

రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షిస్తూనే, మరోవైపు ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని చంద్రబాబు హెచ్చరించారు. ఈ సందర్భంగా కల్తీ, నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు రూపొందించిన 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ఆయన ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులు మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, దాని తయారీ తేదీ, సమయం, బ్యాచ్ నెంబర్ వంటి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. మద్యం బాటిళ్లకు, దుకాణాలకు జియో ట్యాగింగ్, జియో ఫెన్సింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, దీనివల్ల బెల్ట్ షాపులకు పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని వివరించారు. మద్యం సంబంధిత ఫిర్యాదుల కోసం 14405 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశామని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

**శవ రాజకీయాలను సహించబోం**

గత ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం ఏరులై పారిందని, జంగారెడ్డిగూడెంలో 27 మంది చనిపోతే కనీసం విచారణ కూడా జరపలేదని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. సొంత మనుషులకు చెందిన బ్రాండ్లతో మొత్తం వ్యవస్థను నాశనం చేసిన వారు, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అనారోగ్యంతో చనిపోయిన వారిని కూడా కల్తీ మద్యం మృతులుగా చిత్రీకరిస్తూ శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. "వాళ్లే నేరాలు చేస్తారు, ప్రభుత్వానికి అంటగడతారు, అలజడి సృష్టించి సీబీఐ విచారణ కావాలంటారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో అందరూ చూశారు. ఇలాంటి కుట్రలను, శవ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం," అని ఆయన హెచ్చరించారు. తప్పు చేసిన వారు అధికారులు, రాజకీయ నాయకులు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని, అదే సమయంలో ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేసే వారిని కూడా వదిలిపెట్టబోమని చంద్రబాబు స్పష్టం చేశారు.

## లంచాల కోసమే

# ఆరోగ్యశ్రీ బిల్లులు ఆపేశారు



**శ్రీకాకుళం: ,అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్)**

ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం మూడు రోజులుగా వైద్యం ఆపేస్తే తక్షణం చెల్లించాల్సిందిపోయి రూ. 2100 కోట్ల బిల్లులు స్క్రూట్నీ చేయిస్తున్నామని మంత్రి సత్యకుమార్ చెప్పడం లంచాల కోసం ప్రైవేట్ ఆస్పత్రులను బెదిరించడమేనని వైయస్‌ఆర్‌సీపీ డాక్టర్ల విభాగం అధ్యక్షులు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు ధనదాహం కారణంగా వైద్యారోగ్య రంగం పూర్తిగా పడకేసిందని, ఒకపక్క పీహెచ్‌సీ డాక్టర్లు ధర్నా, ఇంకో పక్క సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అనారోగ్యం, ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లుల చెల్లింపు చేయని కారణంగా వారు వైద్యం నిరాకరించడం వంటి అంశాలను చూస్తే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ విధించాల్సి రావొచ్చని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీలో ఇన్సూరెన్స్ మోడల్ ప్రవేశపెట్టి రూ. 6 వేల కోట్ల దోపిడీకి స్కెచ్ వేశారని, అందులో భాగంగానే బిల్లులు పెండింగ్‌లో పెట్టి ట్రస్ట్ మోడల్‌లో నడుస్తున్న ఆరోగ్యశ్రీ స్కీమ్‌ను కూటమి ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం నిర్వీర్యం చేస్తుందని మాజీ మంత్రి వివరించారు. చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టు చదవడం తప్ప, మంత్రి సత్యకుమార్‌కి మెడికల్ కాలేజీలపైగానీ ఆరోగ్యశ్రీమీద కానీ కనీస అవగాహన కూడా లేదని ఆరోపించారు. కూటమి ఎమ్మెల్యేల్లో కూడా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తీవ్రమైన వ్యతిరేకత ఉందని, కాబట్టే దాన్ని సమర్థిస్తూ మాట్లాడటానికి వారు భయపడుతున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు స్పష్టం చేశారు.

**- రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ లాంటి దారుణ పరిస్థితులు:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే వైద్యారోగ్య రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించేశారు. వైద్యారోగ్య రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు గమనిస్తే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడం అనివార్యంగా కనిపిస్తోంది. పార్వతీపురం- కురుపాం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వైరల్ హెపటైటిస్ ఏ బారిన పడి 200 మందికిపైగా విశాఖ కేజీహెచ్‌లో చికిత్స తీసుకుంటున్నారు. ఇప్పుడు ఈ వ్యాధి పక్కనే ఉన్న ఏకలవ్య స్కూల్ కి కూడా తాకింది. గత రెండు రోజులుగా గుంటూరు జిల్లా అన్నపర్రు గ్రామంలో ఉన్న బీసీ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులు 100 మంది వరకు ఫుడ్ పాయిజన్ కారణంగా గుంటూరు జీజీహెచ్ లో అడ్మిట్ అయ్యారు. గత పదిరోజులుగా పీహెచ్‌సీలో పనిచేస్తున్న డాక్టర్లు ధర్నాలు చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు సైతం ఉచితంగా వైద్యం అందించబోమని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చేసి వైద్యం నిరాకరిస్తున్నాయి. ఇంకోపక్క ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వస్తున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తోంది. 108, 104 ఆచూకీ కనిపించడం లేదు. ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్టు తీసేశారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబ సభ్యులకు కార్యకర్తల సంక్షేమ భీమా రూ.5 లక్షల చెక్కు అందజేసిన మంత్రి స్వామి


**ప్రకాశం ,,అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్)**

- తూర్పు నాయుడు క్యాంపు కార్యాలయంలో టీడీపీ కార్యకర్త కుటుంబ సభ్యులకు కార్యకర్తల సంక్షేమ భీమా రూ.5 లక్షల చెక్కు అందజేసిన మంత్రి స్వామి
- ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మాధవ నోసినా
- సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు లోకేష్, స్వామికి కార్యకర్త కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు
- టీడీపీ జెండా మోసిన ప్రతి ఒక్కరికి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ అండగా ఉన్నారు
- దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా టీడీపీ కార్యకర్తల కోసం యువనేత లోకేష్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశారు
- కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా లోకేష్ తానున్నాననే భరోసానిస్తున్నారు
- టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి
- టీడీపీ కార్యకర్తల నిబద్ధత, త్యాగాలు, సేవల్ని ప్రత్యర్థులు సైతం ప్రశంసించాల్సిందే
- మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి

# కల్తీ లిక్కర్‌పై వేళ్లన్నీ చంద్రబాబు వైపే!

**నగరి: ,అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో వెలుగుచూసిన భారీ కల్తీ లిక్కర్ రాకెట్ వ్యవహారంలో వేళ్లన్నీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వైపే చూపిస్తున్నా, ఆధారాలతో పట్టుబడిన నిందితులు వైయస్‌ఆర్‌సీపీ కోవర్టులంటూ డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరలేపారని మాజీ మంత్రి ఆర్కే రోజా ధ్వజమెత్తారు. నగరిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కల్తీ లిక్కర్ వ్యవహారంలో సీబీఐ విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగు చూస్తాయని, అప్పుడే తాళిబొట్లు తెగిపోయి వీధిన పడిన మహిళల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని.. ఆ మేరకు సీబీఐ విచారణకు ఆదేశించాలని ప్రధాని మోడీని విజ్ఞప్తి చేశారు. నిందితులంతా టీడీపీ నాయకులేనని ఆధారాలతో సహా దొరికిపోతున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాకనే రాష్ట్రంలో 16 నెలలుగా కల్తీ లిక్కర్ తయారవుతోందని ఎక్సైజ్ అధికారులే చెబుతున్నారని రోజా వివరించారు. అయినా పాపపు సొమ్ముతో కళ్లు మూసుకుపోయాయి. మంత్రి కొల్లు రవీంద్ర వైయస్‌ఆర్‌సీపీ వారి మీదకు నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే ఆఫ్రికా మోడల్ మద్యం తయారు చేసి దోచుకోవాలన్న ఆలోచనతోనే, ఆఫ్రికాలో లిక్కర్ వ్యాపారం చేస్తున్న జయచంద్రా రెడ్డిని పార్టీలో చేర్చుకుని తంబళ్లపల్లె టీడీపీ టికెట్ ఇచ్చారని, ఓడిపోయాక కూడా నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగిస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. కానీ ఆధారాలతో సహా పట్టుబడ్డాక వైయస్‌ఆర్‌సీపీ కోవర్టు అంటూ ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబు దిగజారుడుతనానికి నిదర్శనం అని రోజా మండిపడ్డారు. కల్తీ మద్యం వ్యవహారంలో వైయస్‌ఆర్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో రేపు (సోమవారం) రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహించనున్నామని మహిళలు భారీ ఎత్తున తరలిరావాలని మాజీ మంత్రి రోజా పిలుపునిచ్చారు. ఆమె ఇంకా ఏమన్నారంటే...



**-21 శాతం పెరిగిన గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం కేసులు:**

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు నిత్యకృత్యమైపోయాయి. గంజాయి, డ్రగ్స్, మద్యానికి బానిసైన ఉన్మాదులు ఆడవారిపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలతో రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చేశారు. అత్యాచార నిందితులకు సరైన శిక్షలు విధించకుండా ఈ ప్రభుత్వం చోద్యం చూస్తుండటంతో వారి దారుణాలకు అడ్డం అదుపూ లేకుండా పోతోంది. నేరం చేసినా తమకు ఏమీ కాదన్న ఆలోచనతో నిందితులు మరింత రెచ్చిపోతున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. అభంశుభం తెలియని చిన్నారిని దారుణంగా చంపేసి ఏడాది గడిచినా ఇంతవరకు కనీసం మృతదేహాన్ని కూడా కనుక్కోలేని దుస్థితిలో పోలీసులు పనిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం కేసులు ఏకంగా 21 శాతం పెరిగాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. మత్తుకు బానిసై మహిళలపై జరుగుతున్న నేరాలు కూడా పెరిగిపోయాయి.

# విశాఖ రీజియన్‌కు భారీగా పెట్టుబడులు ..



**విశాఖపట్నం,అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్)**

విశాఖపట్నం రీజియన్ లో భారీ ఎత్తున పెట్టుబడులకు కేంద్రంగా మారనుందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్ ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, రాబోయే 30 ఏళ్లను దృష్టిలో ఉంచుకొని ఒక పటిష్టమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. విశాఖ కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "విశాఖ ప్రాంతానికి పెద్ద ఎత్తున కంపెనీలు, పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఈ నేపథ్యంలో నగరం యొక్క రూపురేఖలు మార్చేలా అభివృద్ధి ప్రణాళికలు ఉండాలి. బెంగళూరు, పుణె వంటి నగరాలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు భవిష్యత్తులో విశాఖలో తలెత్తకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. దీనికోసం విశాలమైన రహదారుల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ఉన్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయాలి" అని సూచించారు. పభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులను చేపడుతోందని, రాబోయే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌తో పాటు ఇతర కంపెనీల ఏర్పాటు ద్వారా సుమారు 5 లక్షల ఉద్యోగాలు స్థానిక యువతకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మేధోపరమైన చర్చల ద్వారా నిర్దిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన కోరారు. అభివృద్ధి పనులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారి ఆమోదంతో 'మిషన్ మోడ్'లో జరగాలని స్పష్టం చేశారు. నగరంలో కొత్త ఐటీ పార్కుల ఏర్పాటుకు అనువైన ల్యాండ్ బ్యాంకులను వెంటనే గుర్తించి, సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, శాసనసభ విప్ గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, వీఎంఆర్‌డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## 124 మంది లబ్ధిదారులకు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత




**అద్దంకి ,,అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్)**

ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు మరింత మెరుగైన కార్పొరేట్ వైద్యం అందుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి ఆదివారం నాడు 124 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. అనారోగ్యానికి గురైతే అది కుటుంబ ఆర్థిక స్థితిపై భారం పడుతుందన్నారు. పేదలకు అటువంటి ఆర్థిక పరమైన, ఇతర ఇబ్బందులు తొలగించేందుకే వైద్య, ఆరోగ్య శాఖలో సీఎం చంద్రబాబు అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు వివరించారు. రూ.69 లక్షల విలువైన చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు తీసుకొచ్చిన సంస్కరణలపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే కూటమిపై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలలను వేగంగా పూర్తి చేసేందుకు పీపీపీ విధానాన్ని తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వైద్య కళాశాలలు త్వరితగతిన పూర్తయితే మరింత ఎక్కువ మంది ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ చర్యలపై విష ప్రచారం చేయడమే కాకుండా., పీపీపీ విధానంలో వైద్య కళాశాలలను నిర్మాణం చేసేందుకు ముందుకు వచ్చే సంస్థలను కూడా జగన్ రెడ్డి బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన విధంగానే ఇప్పుడు కూడా రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షోభంలో సాగురంగం

**తాడేపల్లి: ,అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్)**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో సాగురంగం కుదేలైందని, అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడే దుర్దినాలు దాపురించాయని వైయస్‌ఆర్‌సీపీ జనరల్ సెక్రటరీ ఎం వి యస్ నాగిరెడ్డి చంద్రబాబు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి లోని వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ రంగం, రైతులు పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్.జగన్ పాలనలో కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ అన్నదాతలను చేయిపట్టుకుని నడిపిస్తే.. చంద్రబాబు పాలనలో తిరిగి సాగు సంక్షోభంలోకి కూరుకుపోతుందని తేల్చి చెప్పారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 11. 73 లక్షల హెక్టార్లలో తగ్గిన సాగు విస్తీర్ణమే ఇందుకు నిదర్శనమని తేల్చి చెప్పారు. ప్రభుత్వం తక్షణమే అన్నదాతలకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల తరపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని.. రైతులెవ్వరూ ఆత్మహత్యలు పాల్పడవద్దని, కచ్చింతగా మంచి రోజులు వస్తాయని భరోసా ఇచ్చారు.



ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
సోమవారం ,13-10-2025

## పొదలకూరు లో కరెంటు కష్టం...
# 10 గంటలు పాటు కరెంట్ లేక అవస్థలు



**పొదలకూరు. అక్టోబర్ 12 లక్ష్యం ప్రతినిధి**
నెల్లూరు జిల్లా లోని పొదలకూరు : పట్టణంలో వినియోగదారులను కరెంట్ కష్టాలు వేధిస్తున్నాయి.శనివారం ఉదయం 7:30 నుంచి సాయంత్రం 5 గం విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు.చిన్న పాటి వర్షం పడినా, రాత్రి సమయాల్లో కూడా విద్యుత్ ఎక్కువ సమయం సరఫరకి అంతరాయం తప్పడంలేదు. ఒక పక్క ఎండ వేడి, మరో పక్క ఉక్కపోతతో జనం అల్లాడుతుంటే పగలూ రాత్రీ తేడా లేకుండా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోంది.అంతే కాకుండా పట్టణం లో చాలా చోట్ల లో ఓల్టేజి, అధిక లోడ్ వల్ల తరచూ ట్రిప్ అయి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. దీంతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కరెంట్ లేకపోవడంతో విద్యుత్ విద్యుత్ పరికరాలు, మోటర్లు పనిచేయక త్రాగునీటికి ఇబ్బందులు పడ్డారు.అలాగే చిన్నారులు,వృద్దుల బాధలు వర్ణనాతీతం. ఇరుకు ఇళ్లల్లో కరెంట్ లేకుండా ఉండలేక అవస్థలు ఎదుర్కొన్నారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇలా గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం సరికాదని పలువురు పెదవి వివరిస్తున్నారు.

## వీఆర్ కు మంగళగిరి రూరల్ సీఐ..!

**మంగళగిరి అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు వీఆర్ కు బదిలీ అయ్యారు. ఇటీవల కోర్టు ఉద్యోగిపై దాడిచేసిన ఘటనలో ఇప్పటికే కేసు నమోదవడంతో..ఉన్నతాధికారులు సీఐ ని వీఆర్ కు పంపుతూ ఉత్తర్వులు ఇచ్చారు




## సంక్షేమ హాస్టల్లో సురక్షిత ఆహార సౌకర్యం కల్పించకపోతే సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం




**గుంటూరు అక్టోబర్ 12 లక్ష్యం ప్రతినిధి**
పెదనందిపాడు మండలం అన్నపర్రు గ్రామ సంక్షేమ హాస్టల్లో 53 మంది విద్యార్థుల అస్వస్థతకు కారుకులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం బ్రాడీపేట ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు సంక్షేమ హాస్టల్లో ఆహారం అధ్వానంగా ఉందని,ఇతర సమస్యలు నెలకొన్నాయని, తాము సర్వే చేసి జిల్లా అధికారులకు, ముఖ్యంగా గ్రీవెన్స్ డే లో అందించామన్నారు. అయితే సమస్యను పరిష్కరించినట్టు అధికారులు చెప్పి, చేతులు దులుపు కున్న రా న్నారు అప్పుడే, యాక్షన్ తీసుకున్నట్లయితే నేడు 53 మంది విద్యార్థులు అస్వస్థకు గురై ప్రాణాపాయ పరిస్థితిలో ఉండేవారు కాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంక్షేమ హాస్టల్లో మెరుగైన భోజనం, వసతి ఇతర సదుపాయాలను కల్పించాలన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపేక్షిస్తే త్వరలో సీఎం కార్యాలయ ముట్టడిని సైతం నిర్వహిస్తామని కిరణ్ హెచ్చరించారు.గత జులైలో తాము అనపర్రు హాస్టల్లో చేసిన సర్వేలను, గ్రీవెన్స్ డే లో జిల్లా ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫిర్యాదు నకాళ్ళను ఆయన ప్రదర్శించారు. గుర్తు చేశారు

## ప్రవేశ పరీక్షలో నెగ్గి ప్రభుత్వ స్కాలర్షిప్ పొందండి



**గుంటూరు అక్టోబర్ 12 లక్ష్యం ప్రతినిది**
ఎనిమిదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్ ఎంఎంఎస్ స్కీమ్ వరమని మానవత సంస్థ అధ్యక్షులు పావులూరి రమేష్బాబు, డాక్టర్ కల్పన అన్నారు. ఆదివారం ఏసీ కళాశాల ఆడిటోరియంలో,జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన సుమారు 600 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ, అవగాహన కల్పించారు నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ ద్వారా ఏడాదికి విద్యార్థులకు 12 వేల రూపాయలు అందుతాయి అన్నారు. నాలుగేళ్లపాటు అంటే 12వ తరగతి వరకు ఏడాదికి 12000 చొప్పున అందుతాయి అన్నారు. అయితే డిసెంబర్లో జరిగే ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక ఉంటుందన్నారు. 8వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఎంట్రన్స్ లో నెగ్గి స్కాలర్షిప్ కు అర్హత పొందాలని రమేష్ బాబు, డాక్టర్ కల్పన కోరారు. పేద విద్యార్థులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో తాము వివిధ రంగాల్లో సేవలు కొనసాగిస్తున్నామన్నారు. అందులో భాగంగానే తమ మానవతా సంస్థ ద్వారా ఈ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత శిక్షణ సదుపాయం కల్పించినట్లు రమేష్ బాబు డాక్టర్ కల్పన వివరించారు.

## చేగు వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం






**నరసరావుపేట అక్టోబర్ 12 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట పట్టణంలో శ్రీ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చేగు వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకురాలు పూనూరి కృష్ణకుమారి, పల్లకి కృష్ణ సౌజన్య, చేగు వెంకటేశ్వరరావు, తాళ్లూరి సత్యనారాయణ, మస్తానవలి, వేల్లంపల్లి కేశవరావు నాగవరపు ప్రసాద్,వృద్ధులు పాల్గొనడం జరిగినది. వీరు రెండు దశాబ్దాలుగా నర్సరావుపేట పట్టణంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు అభినందించి సత్కరించటం జరిగినది.

## కందుల వారి నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి



కందుల వారి నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో డాక్టర్ భార్గవరెడ్డి

**సత్తెనపల్లి,అక్టోబర్ 12(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి పట్టణంలోని కాకతీయ కళ్యాణమండపం నందు సత్తెనపల్లి రూరల్ మండలం పెద్దమక్కెన గ్రామానికి చెందిన కందుల తరుణ్ కుమార్ రెడ్డి,సుప్రజల కుమార్తెలు ఏక వర్షిని, మోక్ష కార్తీకల నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి..ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, వద్దుల రామకృష్ణారెడ్డి, సానికొమ్ము అశోక్ రెడ్డి, యాంపాటి కోటి రెడ్డి(ఫారం), నెల్లూరు వెంకట్, సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు...

**మంగళగిరి అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ లో టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను బాలకృష్ణ కట్ చేశారు. పలువురు టీడీపీ నాయకులు బాలకృష్ణ ను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. పద్మశాలియ సాధికారక సభ్యులుగా బాలకృష్ణ పద్మశాలియ సామాజిక వర్గంలో పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతానికి, లోకేష్ గెలుపుకు ఆయన అహర్నిశలు పనిచేశారన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, మాజీ కౌన్సిలర్ వంగర పెద్ద లక్ష్మయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బొగి వినోద్, టీడీపీ నాయకులు గోసాల రాఘవ, రుద్రు మురళి కృష్ణ, తన్నీరు కృష్ణబాబు, కలవకొల్లు



వీర రాఘవులు, బాపనపల్లి ప్రసాద్, జొన్నాదుల వెంకట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరి షరాఫ్ బజార్లో...**
మంగళగిరి షరాఫ్ బజార్లో స్వర్ణకార సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను బాలకృష్ణ



కట్ చేశారు. పలువురు స్వర్ణకార సోదరులు బాలకృష్ణను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సోదరులు గొట్టిముక్కల నాగరాజు, వాకా సాయి, కాగితపు దిలీప్, పింజర్ల రాజు, బిట్రా నాని, ఆకురాతి లక్ష్మణ, దామర్లమోహన్, కొతారపు రమేష్, వాసు, నవీన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్తగా ఎస్సై కోటేశ్వరరావు వారి టీమ్ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం







**కొల్లిపర అక్టోబర్ 12 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని బొమ్మువానిపాలెం కరకట్ట ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి మున్నంగి వరకు సుమారుగా 5 కిలోమీటర్లు మేర రోడ్డుకు ఇరువైపులా పిచ్చి చెట్లు మొలిచి వాహనదారులకు ఇబ్బందులతో కూడి ప్రమాదాలు జరిగే విధంగా పెరగటం వల్ల కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు మరియు వారి టీం కలిసి రోడ్డుకి ఇరువైపులా మొత్తం ప్రోక్లైన్లు తో శుభ్రం చేయించారు. తదుపరి ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ బొమ్మువాని పాలెం, మున్నంగి గ్రామాల మధ్య కరకట్ట మీద రోడ్డు ఇరువైపులా చెట్లు బాగా పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, కనుక రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ఈరోజు రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లను, పిచ్చి మొక్కలను శుభ్రం చేయండి జరిగింది.

# శరణాలయం బాలబాలికలకు అన్నదానం...

**మంగళగిరి అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో గతంలో ఇదే శరణాలయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. తన పుట్టినరోజును శరణాలయం బాల బాలికల మధ్య జరుపుకోవడం, వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా శరణాలయం కు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, టీడీపీ నాయకులు పింజర్ల రాజు, బిట్రా కోటేశ్వరరావు, యేమినేని మోహన్, టంటం కోటేశ్వరరావు, బిట్రా నాని, కాట్రు కృష్ణ, లక్ష్మణ్, జొన్నాదుల జగదీష్, బాకా సాయి, నాని, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



**నవులూరులో వృద్ధులకు అన్నదానం...**
నవులూరు రైల్వే గేట్ సమీపంలో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుపుతున్న స్మైల్ ఓల్డేజ్ హోమ్ లో జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ్ మాట్లాడారు. బాలకృష్ణ తన గోల్డ్ వృత్తిని చేసుకుంటూనే, సమాజంలో పలు సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో బాలకృష్ణ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాకా మాధవరావు గౌడ్, రుద్రు మురళి, తన్నీరు కృష్ణ, బాపనపల్లి ప్రసాద్, కాట్రు కృష్ణ, గోసాల రాఘవ, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, హోమ్ నిర్వాహకురాలు కాగితాల స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయులు అండ్ జయశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 101 మందికి స్కాలర్షిప్ అందజేత



ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు



**నరసరావుపేట అక్టోబర్ 12 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట పట్టణంలో స్థానిక సీతారామ స్వామి వారి దేవస్థానంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు 101 మంది ఆర్యవైశ్య పేద మెరిట్ విద్యార్థినీ విద్యార్థులకు మండవ సీతారామాంజనేయులు అండ్ జయశ్రీ చారిటబుల్ ట్రస్ట్ నరసరావుపేట వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మిత్ర మండలి నిర్వహణలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, నాగసరపు సుబ్బరాయగుప్త, కపలవాయి విజయ్ కుమార్, మండవ సీతారామాంజనేయులు, చేగు వెంకటేశ్వరరావు,తటవర్తి వెంకట రామకుమార్,గాయత్రి, వూ రా భాస్కరరావు, వనమా సాంబశివరావు, పెనుగొండ ప్రభాకర్, బచ్చు ప్రసాద్ చేతుల మీదుగా స్కాలర్షిప్స్ అందజేయడం జరిగినది. ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ దేవాలయాలకు, విద్యకు ఆశ్రమాలకు, అన్నదానాలకు తమకు వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని విరాళంగా ఇచ్చి సమాజాభివృద్ధికి తోడ్పడతారని శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు తెలియజేసినారు. మండవ సీతారామాంజనేయులు మాట్లాడుతూ 101 మందికి 2000 రూపాయలు చొప్పున స్కాలర్షిప్స్ గత ఎనిమిది సంవత్సరాలుగా అందజేయడం జరుగుతున్నదని తెలియజేసినారు. కపలవాయి విజయకుమార్ , నాగసరపు సుబ్బరాయ గుప్తా, వూరా భాస్కరరావు, వనమా శివ, పెనుగొండ ప్రభాకర్, బచ్చు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి అభివృద్ధిలోకి వచ్చి మీరు కూడా దాతలుగా మరి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్క ఆర్యవైశ్య పిల్లలు ఎదుగుదలకు మీ వంతు కృషిగా మీ సహాయ సహకారాలు అందజేయాలని కోరినారు.

## నీడ్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**నరసరావుపేట అక్టోబర్ 12 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట లోని స్థానిక పాఠశాల నందు అవగాహన సదస్సు నిర్వహించారు సమాజంపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని పల్నాడు జిల్లా న్యూ ఎడ్యుకేషనల్ అంటే ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ కే.ప్రేమనందం అన్నారు. పట్టణంలోని స్థానిక పాఠశాలలో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయటం ద్వారా చిన్న వయసులోనే స్త్రీలకు కలిగే అనారోగ్యాల గురించి క్లుప్తంగా వివరించారు అనంతరం మాట్లాడుతూ మీ ఊరిలో బాల్య వివాహాలు ఎక్కడైనా నిర్వహించిన ఉన్నత అధికారులకు పోలీసు సిబ్బందికి తప్పక సమాచారం అందించాలని ప్రతి విద్యార్థికి సూచించారు మరియు బాలికల హక్కులు, లైంగిక వేధింపులపై విద్యార్థులకు







అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ రవికుమార్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి అంటేనిత్యంఅభ్యాసం.. అవగాహన.. ఆచరణ : ప్రత్తిపాటి

- నూతనటీచర్లుతమవంతుగాసమాజప్రగతి కి తోడ్పడాలి.
- ఇచ్చిన మాట నిలుపుకోవడంలో కూటమిప్రభుత్వానిది ఎప్పుడూ పై చెయ్యే
- నియోజకవర్గం నుంచి డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులతో సమావేశమైన మాజీమంత్రి ప్రత్తిపాటి.








**చిలకలూరిపేట అక్టోబర్ 12 లక్ష్యం న్యూస్**

విద్యాబోధనతో పాటు ప్రగతిలో భాగమైన సమాజసేవలో కూడా ఉపాధ్యాయులు భాగస్వాములై రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీకి నియోజకవర్గం నుంచి ఎంపికైన అభ్యర్థులతో ప్రత్తిపాటి ఆదివారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో అభ్యర్థులతో మాట్లాడిన ఆయన వారికి విలువైన సూచనలు చేసి, మీడియాతో మాట్లాడారు.

### మెగా డీఎస్సీ నిర్వహణ అడ్డంకుల్ని లోకేశ్ సమర్థత.. పట్టుదలతో అధిగమించారు.

వైసీపీ నేతలు దురుద్దేశంతో డీఎస్సీ ని అడ్డుకోవడానికి అనేక కుట్రలు చేశారని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని చివరకు న్యాయస్థానాల్లో తప్పుడు కేసులు వేసి, ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలనుకున్న వేలాది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. మెగాడీఎస్సీ నిర్వహణకు వైసీపీ సృష్టించిన అడ్డంకుల్ని, న్యాయపరమైన చిక్కుల్ని మంత్రి లోకేశ్ సమర్థత, పట్టుదలతో అధిగమించారన్నారు. ఎన్నికల హామీ అమల్లో భాగంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే చంద్రబాబు మెగా డీఎస్సీ ఫైలుపై తొలిసంతకం చేసి, తన చిత్తశుద్ధిని చాటారని, దాన్ని ఆచరణ సాధ్యం చేయడంలో ప్రభుత్వం ఎంతో కసరత్తు చేసిందన్నారు. ఇటీవల పూర్తైన మెగాడీఎస్సీకి ఎంపిక కాని అభ్యర్థులు నిరుత్సాహపడకుండా, ప్రభుత్వం వచ్చేఏడాది జనవరిలో నిర్వహించే డీఎస్సీలో తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. నవంబర్ లో టెట్.. జనవరిలో మరో డీఎస్సీ..అనంతరం ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్న మంత్రి లోకేశ్ ప్రకటనపై నిరుద్యోగ అభ్యర్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. విద్యాశాఖలో ఏటా ఖాళీల భర్తీతో పాటు.. ఐటీ శాఖద్వారా లక్షలాది ఉద్యోగాల కల్పన దిశగా మంత్రి లోకేశ్ వేగంగా అడుగులు వేస్తున్నారన్నారు.

### ఉపాధ్యాయ వృత్తి అంటే నిత్య అభ్యాసం.. అవగాహన.. ఆచరణ

కొత్తగా ఉపాధ్యాయవృత్తిలోకి అడుగుపెడుతున్న వారు.. ప్రభుత్వ నిర్ణయాలు, ఆశయాలకు అనుగుణంగా సమాజప్రగతికి పాటుపడాలని, విద్యాబోధనతో పాటు.. సమాజసేవలో భాగస్వాములై రాష్ట్ర పునర్నిర్మాణంలో తమవంతు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఓర్పు, సహనంతో విద్యార్థుల్ని తీర్చిదిద్ది.. వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని, తద్వారా రాష్ట్ర ప్రగతి ఉపయోగపడే నూతన తరాన్ని తయారుచేయాలని ప్రత్తిపాటి నూతన ఉపాధ్యాయులకు సూచించారు. ఉద్యోగం వచ్చింది..ఇక విశ్రాంతిగా గడిపేద్దామనే ఆలోచన మనసులోకి రానివ్వవద్దని,.. ఉపాధ్యాయ వృత్తి అంటే నిత్యం అభ్యసన.. అవగాహన.. ఆచరణ అనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులు, జనసేన నాయకులు తదితరులున్నారు.

# ఆంధ్ర ప్యారిస్ బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం సేవలు స్లాగనీయం

## రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు కామేశ్వర ప్రసాద్







**తెనాలి అక్టోబర్12(లక్ష్యంన్యూస్)**

ఆంధ్ర ప్యారిస్ తెనాలి వారి నిర్వహిస్తున్న బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం సేవలు స్లాగనీయమని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు కామేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ కళావేదికపై ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం సంఘ అధ్యక్షులు దక్షిణామూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామేశ్వర ప్రసాద్ వివాహ వేదిక సమాచార పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాఖ భేదాన్ని చూడకుండా వివాహాలు జరుపుకోవాలని హితవు పలికారు. రాష్ట్రస్థాయిలో 15వ సమాచార వేదికను తెనాలిలో నిర్వహించడం తద్వారా ఐదు రాష్ట్రాలకు సంబంధించిన సమాచారం ఒకే వేదిక వద్దకు రావడం విశేషం అన్నారు. 750 కుటుంబాల వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు ఒరిస్సా రాష్ట్రాల నుండి కూడా హాజరుకావడం సమాచార కేంద్రం ప్రతినిధుల సేవలకు అద్దం పడుతున్నదన్నారు. సంఘ అధ్యక్షులు దక్షిణామూర్తి మాట్లాడుతూ వైష్ణవి కేటరర్స్ హైదరాబాద్ వారు బ్రాహ్మణ పరిషత్తు అలాగే వివిధ బ్రాహ్మణ సంఘాలు అర్చక సంఘాల వారు సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. గౌరవ అధ్యక్షులు ప్రకాష్ రావు మాట్లాడుతూ నిమగ్నమై తెనాలిలో ప్రతి ఆదివారం ఉచిత సమాచార సేవలను అందిస్తున్నామన్నారు. కోశాధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంఘాన్ని ఏర్పాటు చేసిన సూర్యప్రకాశరావు సుబ్బారావు సత్యబాబు రామ్మోహన్ రావు గార్ల ఆశయానికి అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా వివిధ ప్రాంతాలకు చెందిన 750 కుటుంబాల వారు పరిచయ వేదికలో పాల్గొని వారికి సంబంధించిన యువతి యువకుల వివాహానికి సంబంధించి అనుబంధాలను కలబోసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల ద్వారా బ్రాహ్మణులకు బ్రాహ్మణ సంఘాలకు సేవలు అందిస్తున్న ప్రముఖులను సత్కరించారు. ఏపీపీఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేదం హరిప్రసాద్ నెల్లూరు హైదరాబాదు ప్రాంతాల ప్రతినిధులు ఉమాదేవి, జయలక్ష్మి విశ్వనాథం మనవరాము కందాల సత్యనారాయణ, సంఘం ఉపాధ్యక్షులు ఆమంచి రాంబాబు బిఎల్ సత్యనారాయణమూర్తి, పూర్ణ భాస్కర్ శ్రీనివాస్ కోదండ రామమూర్తి, బ్రాహ్మణ పరిషత్ కార్యదర్శి సాయి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వైఖానస సేవా సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మూర్తి, వివర్ధిని సభ ఉపాధ్యక్షులు వేణుగోపాల్,సంయుక్త కార్యదర్శి వేణుధర్, వివిధ బ్రాహ్మణ శాఖల అర్చక శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెన్నా బాలకోటిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం









**నరసరావుపేట రొంపిచర్ల మండలం అక్టోబర్ 12 (లక్ష్యం న్యూస్)::**

రొంపిచర్ల మండలంలోని అలవాల గ్రామంలో వెన్నా బాలకోటిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరం మాక్స్ కేర్ సాయి తిరుమలసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్ వెన్నా రవీంద్రారెడ్డి ఏర్పాటు చేశారు. సుమారుగా 220 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వై.శివప్రదీప్, డాక్టర్ వై.శ్రీ హర్ష, డాక్టర్ శంకర్ మోటమర్రి పాల్గొని సుమారుగా 220 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గ్రామంలో అకాల వర్షాలకు దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు విష జ్వరాల పాలవుతున్నారని ఈ ఘటనని దృష్టిలో ఉంచుకొని వెన్నా బాలకోటిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో వెన్నా రవీంద్రారెడ్డి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని అలవాల గ్రామం అంటే తనకు ఎంతో ఇష్టమని వెన్నా బాలకోటి రెడ్డి తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు గొప్పవని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా అలవాల గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు టిడిపి రొంపిచర్ల మండల నాయకులు, అలవాల గ్రామ టిడిపి నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ టిడిపి మండల అధ్యక్షులు దివంగత నేత వెన్నా బాలకోటి రెడ్డి ఇంటికి వెళ్లి వారి సతీమణి నాగేంద్రమ్మ ను పరామర్శించారు. అనంతరం ర్యాలీగా ఉచిత మెగా వైద్య శిబిరమునకు ఊరేగింపుగా వచ్చారు. జీఎస్టీ వలన ప్రజలకు జరిగే మేలు గురించి వివిధ వ్యాపారస్తులకు, గ్రామస్తులకు వివరించారు. ప్రజలకు జిఎస్టి పోస్టర్లను అందజేశారు. అనంతరం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ చదరవాడ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు విష జ్వరాల బారినపడి నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెన్నా బాలకోటి రెడ్డి యూత్ ఆధ్వర్యంలో వెన్న రవీంద్రారెడ్డి మ్యాక్స్ కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీ యమని గ్రామంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో రొంపిచర్ల మండల టిడిపి అధ్యక్షులు పల్లెల నాగిరెడ్డి, మండల టిడిపి నాయకులు పులుకూరి జగ్గయ్య,గాడిపర్తి సురేష్,ఇంటూరి సురేష్, మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, వడ్లమూడి కిషోర్, బిజెపి నేత రంగిశెట్టి రామకృష్ణ, టిడిపి నేత కే సంజీవరావు, దాసు,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ భాషా, కంచర్ల చిన్న యల్లమంద, వెన్నా వేమారెడ్డి తదితర టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులకు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ వైద్య శిబిరంలో మాక్స్ కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి బి ఆర్ గవాయి పై దాడిని ఖండిస్తూ - నల్ల జెండాలతో నిరసన


## మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు




**నరసరావుపేట అక్టోబర్ 12 (లక్ష్యం న్యూస్)::**

భారత ప్రధాన న్యాయమూర్తి దళితుడు అయిన జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి పై జరిగిన అమానుష దాడికి నిరసనగా పల్నాడు జిల్లా, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టరేట్ ఎదుట 13-10-25 సోమవారం ఉదయం 10 గంటలకు నల్ల జెండాలతో భారీ గా నిరసన నిర్వహిస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఇంచార్జ్ దుడ్డు రామకృష్ణ మాదిగ తెలియజేశారు అనంతరం కలెక్టర్ కృతిక శుక్ల కి వినతిపత్రం అందజేయటం జరుగుతుందని తెలియజేశారు సామాజిక ఉద్యమ నమస్కారాలతో చిరుగూరి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి MRPS,MSP మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట అక్టోబర్ 12 లక్ష్యం న్యూస్**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామ వాస్తవ్యులు తొండాపు వెంకటేశ్వర్లు కుమారుడి వివాహం వారి స్వగృహం నందు జరుగుచుండగావివాహవేడుకకుశాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు నరేంద్ర - గాయత్రి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ నందు పెదనందిపాడు మండలం జరుగులవారిపాలెం గ్రామ వాస్తవ్యులు ఈదర శ్రీనివాసరావు కుమార్తె వివాహం జరుగుచుండగావివాహవేడుకకుశాసనమండలి సభ్యులుమర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు వినీత - కృష్ణ చైతన్య లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతిపాడు నియోజకవర్గం తిక్కిరెడ్డిపాలెం గ్రామ వాస్తవ్యులు గద్దె శ్రీనివాసరావు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుక తిక్కిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి కళ్యాణమండపం నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు సాయి సుమంత్ - అఖిల లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో వారివెంటజంపానిశ్రీనివాసరావు,కాట్రుశ్రీనివాసరావు,రావిపాటి పెద్ద రామయ్య,గంగా కుమారయ్య, అవ్వారు సుబ్రమణ్యం, కాట్రు సాంబయ్య, కొండెపాటి నాగయ్య, కళ్యాణ్ఎం.కె,వలేటిహిమవంతరావు,ఈదర పోతురాజు,జరుగుల హరిబాబు, వలేటి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, రవి తదితరులున్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం- పురిటిలోనే మగ బిడ్డ మృతి

**సత్తెనపల్లి,అక్టోబర్ 12(లక్ష్యం న్యూస్):**

పల్నాడు జిల్లా సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో సకాలంలో వైద్యురాలు ప్రసవం చేయకపోవడంతో పుట్టిన శిశువు కొద్ది నిమిషాల్లో మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది.అచ్చంపేట మండలం నిండుజర్ల గ్రామానికి చెందిన పిన్నెబోయిన నాగలక్ష్మిది మొదటి కాన్పు.నాగలక్ష్మికి ఇంటి వద్దనే కొంచెం ఉమ్మనీరు బయటికి పోవడంతో కానుపు అవుతుందేమోనన్న భయంతో తల్లిదండ్రులు, బంధువులు హుటాహుటిన ఆటోలో సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. శుక్రవారం రాత్రి 8:00 గంటల సమయంలో ఆస్పత్రిలో చేరింది. ఉమ్మనీరు పోవడంతో ఆమెకు సిజేరియన్ చేయాలని జూనియర్ గైనకాలజిస్ట్ ఆమె బంధువులకు సూచించారు.నాగలక్ష్మి ని సిజేరియన్ కు సిద్ధం చేస్తున్న సమయంలో అక్కడికి వచ్చిన సీనియర్ గైనకాలజిస్ట్ నార్మల్ డెలివరీ అవుతుందని,నొప్పులు రావడానికి టాబ్లెట్స్ ఇచ్చి సిజేరియన్ ను నిలిపివేశారు.రాత్రి 10 గంటల సమయంలో నాగలక్ష్మికి సాధారణ ప్రసవం చేస్తున్న సమయంలో బిడ్డను బలవంతంగా బయటికి తీశారు.నాగలక్ష్మి మగ శిశువుకు జన్మనిచ్చింది. అప్పుడే పుట్టిన మగ బిడ్డను వెంటనే గుంటూరు తీసుకెళ్ళాలని, బిడ్డ ఉమ్మనీరు ఎక్కువగా తాగాడని వైద్యురాలు చెప్పి, 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.

### మార్గమధ్యంలో బిడ్డ మృతి చెందాడు.

వైద్యులు మాత్రం ఉమ్మనీరు త్రాగటం వల్ల మృతి చెందారని చెబుతున్నారు. ఒకవేళ వైద్యురాలు చెప్పినట్లే బిడ్డ ఉమ్మనీరు తాగినట్లయితే,ఉమ్మ నీరు తాగిన బిడ్డను బ్రతికించడానికి ఆక్సిజన్ సంబంధిత అన్ని సౌకర్యాలు సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో అందుబాటులోనే ఉన్నాయి.

### తల్లిదండ్రులు, బంధువుల ఆరోపణ

శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో ఆస్పత్రికి తీసుకొచ్చాము, ఆపరేషన్ చేయమని డాక్టర్ని అడిగితే,భర్త సంతకం కావాలన్నారు.భర్త అందుబాటులో లేరు. సిమెంట్ పనుల నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు.హైదరాబాదులో ఉన్నారు వస్తారని చెప్పాము. మేము వచ్చిన వెంటనే మా బిడ్డకు డెలివరీ చేసి ఉంటే తొలి సంతానంగా పుట్టిన మగ బిడ్డను బ్రతికించుకునే వారము. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే పురిటిలోనే మగ బిడ్డను కోల్పోయామన్నారు.
ఇలాంటి చేదు ఘటన సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో ఇది మూడవదని గుసగుసలు వినిపిస్తున్నాయి.
దీనిపై సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఉన్నతాధికారులు విచారించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రసవం కోసం వచ్చే గర్భిణీలకు తక్షణమే స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని,కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# బాణాసంచా విక్రయదారులు భద్రతా ప్రమాణాలను పాటించాలి


బాణాసంచా దుకాణాలను తనిఖీ చేస్తున్న తహశీల్దార్, సిఐ

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

బాణాసంచా విక్రయదారులు భద్రతా ప్రమాణాలను, నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ కిరణ్కుమార్ హెచ్చరించారు. దీపావళి పండుగ సమీపిస్తుండటంతో ఆదివారం పట్టణంలోని బాణాసంచా దుకాణాలను పట్టణ సిఐ ప్రభాకర్తో కలసి తహశీల్దార్ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో స్టాక్ రికార్డులు, భద్రతా ప్రమాణాలు, లైసెన్స్ చెల్లుబాటు, ఫైర్ సేఫ్టీ సదుపాయాలు వంటివి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశాల మేరకు పట్టణపరిధిలోని దీపావళి టపాసులు అమ్మే దుకాణాలు, గోదాములను తనిఖీ చేశామన్నారు. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ గురించి బాణాసంచా విక్రయదారులకు పలు సూచనలు ఇచ్చామని తెలిపారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



**తెనాలి అక్టోబర్12(లక్ష్యంన్యూస్)**

అన్ని దానములలో కెల్లా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆహారం, నీరు, వాయువు ప్రతి జీవికి కావలసినవని ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని స్వచ్ఛంద సేవకురాలు సోషల్ సర్వీస్ ఎక్స్ లెన్సీ అవార్డు గ్రహీత కొప్పుల విజయ మాధవి అన్నారు. ఆదివారం స్థానిక గాంధీ నగర్ లోని నిరాశ్రయుల ఆశ్రమంలో పేరం శ్రీ అర్చన 12వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ మాధవి మాట్లాడుతూ తెనాలిలోని ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ సత్యనారాయణ ను స్ఫూర్తిగా తీసుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బొల్లిమంత కృష్ణ, ఐజేయు సభ్యులు ఓతుకోలు మార్కండేయులు, సత్యనారాయణ, సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కంకిపాటి రమేష్ కుమార్, బి.సుధాకర్, నాస్వీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల సత్యవతి నాయుడు, కన్నెగంటి సుజాత, కన్నెగంటి మౌనిక, నిరాశ్రయుల ఆశ్రమ మేనేజర్ సిహెచ్ ఆనంద లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు రైల్వేస్టేషన్ పరిధిలో యువకుడు మృతి.



**పెదకూరపాడు,అక్టోబర్ 12(లక్ష్యం న్యూస్ ):**
తీవ్ర మానసిక ఒత్తిడికి గురై మనస్తాపం చెంది చనిపోయిన సంఘటన పెదకూరపాడు రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. ఆరుద్ర శివకృష్ణ,వయస్సు 26 సంవత్సరాలు. తల్లిదండ్రులు లేరు, తల్లి ఇతను చిన్నప్పుడే చనిపోయారు. అమ్మమ్మ,మేనమామ ఇంట్లో ఉండి చదువుకుంటున్నాడు. ఈ మధ్యనే సిటీ కేబుల్ ఆఫీసులో చేరి పనిచేస్తున్నాడు. తీవ్ర మానసిక ఒత్తిడికి గురై మనస్తాపం చెంది చనిపోయాడు ..ఈరోజు ఉదయం ట్రాక్ మ్యాన్ ట్రాక్ మీద వెళ్తూ బాడీని గమనించి, రైల్వే పై అధికారులకు తెలియజేశాడు . గుంటూరు రైల్వే పోలీస్ జి ఆర్ పి ఎఫ్ ఎస్సై ఎం. రాజమోహన్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు .బాడీని సత్తెనపల్లి గవర్నమెంట్ హాస్పటల్ కు అంబులెన్స్ లో తరలించారు .హాస్పిటల్ లో పంచనామా చేసి అతని బంధువులకు అప్పగిస్తామని ఎస్సై గారు మీడియా వారికి తెలియజేశారు.ద

## పేకాట రాయుళ్ల ఐదుగురు అరెస్ట్




**చిలకలూరిపేట అక్టోబర్ 12 లక్ష్యం న్యూస్**
రూరల్ మండలంమిట్టపాలెం గ్రామ పొలాల్లో కొందరు వ్యక్తులు 'కోత ముక్క' (పేకాట) ఆడుతున్నారని వచ్చినపక్కా సమాచారం మేరకు రూరల్ ఎస్.ఐ. జి. అనిల్ కుమార్ తమ సిబ్బందితో కలసి నిర్వహించిన దాడుల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుండి 3,840 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.ఎస్.ఐ. అనిల్ కుమార్ తమ బృందంతో సంఘటనా స్థలానికి చేరుకొనిపేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదని ఎస్ఐ జి అనిల్ కుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఓటర్ల జాబితాలో అవకతప్పలపై
## కాంగ్రెస్ సంతకాల ఉద్యమం ప్రారంభం

### ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం
### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం




**మంగళగిరి అక్టోబర్ 12 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ఓటర్ల జాబితాలో జరుగుతున్న అవకతవకలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టింది. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామంలో సంతకాల ఉద్యమ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రారంభించారు. గ్రామంలోని ఓటర్ నుండి సంతకాలు సేకరించడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా చేపట్టారు ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ సలీం మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ, ఓటర్ల జాబితాల్లో మార్పులు చేసి ఓటు చోరీకి పాల్పడిందని కాంగ్రెస్ ఆరోపించింది. లేని ఓట్లను చేర్చడం, ఉన్న ఓట్లను తొలగించడం వంటి అవకతవకలతో నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కు కోల్పోయారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫోటోలతో కూడిన స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఓట్ల చేర్పులు%-%తొలగింపుల వివరాలు బహిరంగం చేయాలని, తప్పుగా తొలగించిన ఓట్లకు ఫిర్యాదు వ్యవస్థ కల్పించాలని, అలాగే ఉద్దేశపూర్వకంగా అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని షేక్ సలీం కోరారు. ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిలో పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపు సంఘం చైర్మన్ రెమిని శెట్టి హనుమంతరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు షేక్ సలీమా, తాడేపల్లి మండల పట్టణ అధ్యక్షులు సుభాని, మంగళగిరి మండల గౌరవ అధ్యక్షులు దేశభైన మోహన్ రావు చిన్న కాకాని గ్రామ అధ్యక్షులు దేవినేని శ్రీరామ్మూర్తి, షేక్ జిలాని షేక్ బాషా గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సమర్పణ కుమార్, అల్లూరి ఆదినారాయణ, కృష్ణ చౌదరి గ్రామ కాంగ్రెస్ నాయకులు మహిళా విభాగ ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలను తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ విశ్వనగరంగా విశాఖ

### మంత్రి లోకేష్ కు గంటా రవితేజ కృతజ్ఞతలు



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 12బీ**
విశాఖ ఐటీని ప్రపంచవ్యాపితం చేస్తున్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు యువ నాయకుడు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయనకు రవితేజ ఆదివారం ఎయిర్ పోర్టులో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ అభివృద్ధికి ప్రభుత్వం కనబరుస్తున్న ప్రత్యేక శ్రద్ధను ప్రస్తావించారు. రూ.56 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్.. రూ. 85 వేల కోట్లతో రైడెన్ డేటా సెంటర్.. రూ. 16 వేల కోట్లతో సిఫీ డేటా సెంటర్ ఏర్పాటయ్యేలా చేసినందుకు లోకేష్ కు అభినందనలు తెలియజేశారు. త్వరలో ఏర్పాటు కానున్న టీసీఎస్.. కాగ్నిజెంట్.. యాక్సెంచర్.. వంటి కంపెనీలు వేలాది మంది యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తాయని పేర్కొన్నారు.

## డీఎస్సీ అంటే చంద్రబాబు..చంద్రబాబు అంటే డీఎస్సీ: నూతన ఉపాధ్యాయులు







### - ఎమ్మెల్యే ప్రత్తిపాటితోతమఅభిప్రాయాలు, ఆలోచనలు పంచుకున్న కొత్త టీచర్లు

-అభ్యర్థులందరినీ సన్మానించి వారి వివరాలు కుటుంబ నేపథ్యం, మెగా డీఎస్సీ ఎంపికకు వారు చేసిన కృషిని తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

కూటమి ప్రభుత్వం సాధించిన మరో ఘనత అయిన మెగా డీఎస్సీకి ఎంపికై, ఇటీవలే ఉపాధ్యాయులుగా నూతన బాధ్యతలు చేపట్టిన అభ్యర్థులతో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమై అందరినీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పరిచయం చేసుకుంటూ వారి ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకున్న ఆయన, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టాన్ని, తపనను ఉపాధ్యాయులు కూడా గుర్తించాలన్నారు సమాజసేవలో భాగస్వాములై రాష్ట్రప్రగతికి తమవంతు సహకారమందించాలని ప్రత్తిపాటి నూతన ఉపాధ్యాయులకు సూచించారు.

సమావేశంలో పలువురు టీచర్లు వ్యక్తం చేసిన అభిప్రాయాలు.. వారి మాటల్లోనే !

### డీఎస్సీ అంటే బాబు.. బాబు అంటే డీఎస్సీ : ఇమాంబీ ( టీ.జీ.టీ)

గతంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేశాను. ఎప్పటికైనా ప్రభుత్వ టీచర్ కావాలన్న కల, ఆశ ఉండేవి. నా కోరికను గ్రహించిన నా భర్త నాకెంతో సహకరించారు. ఆయన వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. అయినప్పటికీ నా ఎదుగుదలకు ఎంతో తోడ్పాటు అందించారు. చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకొని నాలాంటి ఎంతోమంది ఆశల్ని నిజం చేశారు. డీఎస్సీ నిర్వహణ అనే అసాధ్యాన్ని సుసాధ్యం చేసి.. డీఎస్సీ అంటే బాబు.. బాబు అంటే డీఎస్సీ అని మన ముఖ్యమంత్రి నిరూపించారు. కొత్తగా ఉపాధ్యాయులుగా ఎంపికైన మమ్మల్ని ఒకచోటికి చేర్చి, మాతో సమావేశమై, తమ విలువైన సూచనలు మాకు తెలియచేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను" అని ఇమాంబీ తెలిపారు.

### గత ప్రభుత్వంలో మా కలలు నెరవేరలేదు : పెద్దబ్బాయి (స్కూల్ అసిస్టెంట్ )

2018లో కూడా డీఎస్సీకి సన్నద్ధమయ్యాను. తక్కువ పోస్టులు ఉండటంతో ఎంపిక కాలేదు. అప్పుడు అర్హత సాధించని ఎంతోమందికి ఇప్పుడు ఉద్యోగాలు వచ్చాయి. 2019 లో ఏర్పాటైన కొత్త ప్రభుత్వం మా కలల్ని నిజం చేస్తుందని అనుకున్నాం. కానీ నెరవేరలేదు. పురుషోత్తమపట్నం సచివాలయ ఉద్యోగిగా పనిచేస్తూనే ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాను. ఒక ఉద్యోగం చేస్తూ..మరో ఉద్యోగానికి సమయం కేటాయిస్తానని సహకరించాలని కోరిన వెంటనే టీడీపీ నేత సదాశివరావుఎంతో సహకరించారు. నా విజ్ఞప్తిని ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి తీసుకెళ్లి, ఆయన ద్వారా పై అధికారులతో మాట్లాడి... డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే వెసులుబాటు కల్పించారు." అని పెద్దబ్బాయి చెప్పారు.

### కూటమి ప్రభుత్వం ఆచరణసాధ్యం చేసిన మెగా డీఎస్సీ నిజంగా ఒక యుద్ధమే : జీవన్ కుమార్ (ఎస్జీటీ)

ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీని కూటమిప్రభుత్వం ఆచరణ సాధ్యం చేసింది. ఇందుకోసం పాలకులు నిజంగా ఒక యుద్ధమే చేశారని చెప్పాలి. డీఎస్సీ నిర్వహణకు అడ్డుగా ఉన్న కేసుల్ని పరిష్కరించడంలో, పారదర్శకంగా నిర్వహించడంలో ప్రభుత్వం విజయం సాధించింది." అని జీవన్ కుమార్ అభిప్రాయపడ్డారు.

### 150 రోజుల్లో డీఎస్సీ నిర్వహించడం సాధారణ విషయం కాదు : అలేఖ్య (ఎస్.జీ.టీ)

ఎంతో క్లిష్టమైన ప్రక్రియను కేవలం 150 రోజుల్లో పూర్తి చేయడం సాధారణ విషయం కాదు. మా తర్వాత కూడా ఎంతో మంది ప్రభుత్వం మరలా నిర్వహించే డీఎస్సీ కోసం ఆసక్తిగా ఎదరు చూస్తున్నారు. వారికి కూడా ఉద్యోగాలు రావాలని కోరుకుంటున్నా" అని అలేఖ్య తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులు, జనసేన నాయకులు తదితరులున్నారు.

## లబ్ధిదారులుటిడ్కోగృహాల్లోనివాసమం ఉండాల్సిందే : ప్రత్తిపాటి











-ఇళ్లు పొంది నివాసం లేకుంటే.. అవి వారికి అవసరం లేదనే భావిస్తాం.
-అర్హులైన ఇతరులకు కేటాయించి, వారి సొంతింటికల నిజం చేస్తాం.
-గృహాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా పోలీస్ సిబ్బంది గస్తీ పెంచాలి.
-టిడ్కో గృహల వద్ద సీఎస్సార్ నిధులతో ఏర్పాటుచేసిన తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ కృష్ణదేవరాయలు.

**చిలకలూరిపేట అక్టోబర్ 12 లక్ష్యం న్యూస్**
టిడ్కో గృహ సముదాయాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి వీల్లేదని, నివాసం ఉండేవారికి అవసరమైన అన్ని మౌలికవసతులు కల్పించామని, ఇళ్లు పొందిన వారు గృహాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. 5,520 ఇళ్లల్లో నివాసముండే వారికి త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల.. సచివాలయ భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్ కూడా అందుబాటులోకి రానున్నట్టు ఆయన చెప్పారు. సీఎస్సార్ నిధుల కింద ఓ.ఎన్.జీ.సీ సంస్థ సహకారంతో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఆసిస్ట్, ఎన్టీఆర్ నగర్ లో (టిడ్కో గృహాల వద్ద) ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడారు.

### ఇళ్లు పొందిన వారు విధిగా 6 నెలలైనా నివాసముండాలి..లేకుంటే ఇతరులకు కేటాయిస్తాం

టిడ్కో గృహాల్లో ఉండేవారు క్రమశిక్షణతో ఉండాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, తమ చుట్టుపక్కల అసాంఘిక కార్యకలపాలకు తావులేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. గృహాలు పొంది నివాసం ఉండనప్పుడు వారికి కేటాయించిన ఇళ్లను, అర్హులైన ఇతరులకు కేటాయిస్తామని, ఈ సమస్యపై ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడి, మంత్రి నారాయణతో కూడా చర్చించనానని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో నివాసముండాలని చెప్పినప్పుడు కొన్నిరోజులు నివాసముండి వదిలేస్తున్నారన్నారు. అలా కాకుండా విధిగా 6 నెలలు నివాసమున్నట్టు అధికారులు గుర్తిస్తేనే లబ్ధిదారులు తమ ఇళ్లల్లో ఉంటున్నట్టు నిర్ధరిస్తామన్నారు. టిడ్కో గృహాల్లో నివాసముండే వారు.. ప్రశాంతంగా సంతోషంగా ఉండేలా అన్నిచర్యలు తీసుకుంటున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. నివాసాల వద్ద పోలీసుల గస్తీ కూడా ఏర్పాటు చేశామని ఎవరూ భయపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. టిడ్కో గృహ సముదాయం నుంచి యూటీ వరకు త్వరలో ఆర్ %ఀ% బీ రోడ్డు కూడా వేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, తెలుగుయువత అధ్యక్షులు గట్టినేని విజయ్ సాయి, అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్లు జె. కృష్ణ హరీష్, ఎం. విష్ణుప్రియ, స్థానిక నాయకులు, అసిస్ట్ మరియు మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు. సురక్షితమైన తాగునీటిని అందించడానికి అసిస్ట్, ఓ ఎన్ జి సి చేపట్టిన ఈ చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## నేతన్నల ఆవేదనకు న్యాయం చేయడంలో ప్రభుత్వాల ఘోర వైఫల్యం




**విజయవాడ అక్టోబర్ 12 (లక్ష్యం న్యూస్ )::**
నేతన్నలకు అండగా ఏపీసిసి చీఫ్ వైయస్ షర్మిల ప్రభుత్వం నేతన్నలపట్ల మౌనం వహిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఓబీసీ కాంగ్రెస్ నాయకులు చైర్మన్లు ఉద్యమబాట పడతారు పెడన పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ మిత్రుల సమావేశంలో ఏపీసీసీ ఓబీసీ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ శౌంఠి నాగరాజు గారు మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యం, అసమర్థతపై మండిపడ్డారు. రాష్ట్రంలోని వేలాది చేనేత కార్మికులు, నేతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఘాటుగా విమర్శించారు. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన యార్న్ సబ్సిడీ, పావలా వడ్డీ కింద రూ.156 కోట్లు వెంటనే విడుదల చేయాలని శౌంఠి నాగరాజు గారు డిమాండ్ చేశారు. ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరించిందని, నేతన్నల కష్టాలను పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత రంగ పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన పలు ముఖ్యమైన డిమాండ్లు చేశారు:త్రిఫ్ట్ ఫండ్ కింద రూ.5 కోట్లు సత్వరమే విడుదల చేయాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం చేనేత కార్మికులకు అమలు చేయాలని, 2025 మార్చి నాటికి చేనేత సహకార సంఘాల సీసీ మొత్తం రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు ప్రత్యేకంగా చేనేత రంగానికి కేటాయించాలి అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా చేనేత కార్మికుల గౌరవనీయ జీవనానికి చర్యలు అవసరమని ఆయన సూచించారు. ప్రతి చేనేత కుటుంబానికి మూడు సెంట్ల స్థలం, మగ్గం షెడ్డుతో కూడిన ఇల్లు, సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రయివేట్ రంగంలో పనిచేసే చేనేత కార్మికులకూ త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్‌ను విస్తరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేనేత రంగంలో ఉన్న 11 రకాల రిజర్వేషన్లు అమలు చేయాలని, చేనేత కార్మికుల కోసం వెల్ఫేర్ ఫండ్ బోర్డ్‌ను ఏర్పాటు చేయాలని, సహకార సంఘాల అప్పులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన గట్టిగా కోరారు. నేతన్నల జీవనోపాధిని కాపాడటమే కాదు, వారిని గౌరవంగా నిలబెట్టడమే ప్రతి ప్రభుత్వ ధర్మమని శౌంఠి నాగరాజు గారు స్పష్టం చేశారు. "ప్రభుత్వం నేతన్నల కష్టాలను గుర్తించకపోతే, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల గారి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల తరపున భారీ స్థాయిలో ఆందోళనలు చేపడుతుంది. నేతన్నల రక్షణ కోసం, వారి హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది" అని ఆయన హెచ్చరించారు. చేనేత కాపాడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది, నేతన్నలు బతికితేనే మన సంప్రదాయం నిలుస్తుంది అని శౌంఠి నాగరాజు గారు ఘాటుగా వ్యాఖ్యానించారు.

# మన ఆలోచన మారితే అదే నిజమైన మార్పు



వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు





యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్

**చేబ్రోలు అక్టోబర్ 12 లక్ష్యం న్యూస్::**

యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్ విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో ఘనంగా ముగిసిన వరల్డ్ మెంటల్ హెల్త్ వారోత్సవాలు జీవితంలో ప్రతి సారి బయట మార్పు కనిపించకపోయినా, మన ఆలోచన మారితే అదే నిజమైన మార్పు అని యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్ తెలిపారు. చేబ్రోలు మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో సైకాలజీ టీమ్, సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన "వరల్డ్ మెంటల్ హెల్త్ డే – 2025" వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని "హీలింగ్ మైండ్స్" అనే థీమ్‌తో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్ మాట్లాడుతూ, "మార్పు లేని మార్పును గుర్తించగల దృష్టి కలిగి ఉండాలి. ప్రతి వ్యక్తి తన విజయానికి తానే అనుమతి ఇవ్వాలి. 'విజయానికి స్వయంగా అనుమతి ఇవ్వడం' ద్వారా మనలోని సామర్థ్యాన్ని వెలికితీయవచ్చు," అని అన్నారు. అలాగే, జీవితంలో ఎదురయ్యే సంఘటనలకు కృతజ్ఞత తెలిపే అలవాటు పెంపొందించుకోవాలని సూచిస్తూ, 'కృతజ్ఞతా లేఖ' రాయడం ద్వారా ఆలోచనల్లో సానుకూలత పెరిగి మనసుకు ప్రశాంతత లభిస్తుందని వివరించారు. మానవ మేధస్సు మూడు స్థాయిలలో పనిచేస్తుందని – స్పృహ, ఉపస్పృహ, అవచేతన ఈ స్థాయిలను అర్థం చేసుకున్నప్పుడు భావోద్వేగాలను నియంత్రించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో 90 శాతం విద్యార్థులు సెల్‌ఫోన్‌లలో ఇరుక్కుపోయి సమయాన్ని, ఆరోగ్యాన్ని, ఆలోచనలను వృథా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. "మొబైల్‌లో గంటల తరబడి గడిపి చివరికి మనకు ఏమి దక్కుతోంది? అని మనమే మనల్ని మనం ప్రశ్నించుకోవాలి," అని పిలుపునిచ్చారు. మొబైల్ వాడకం అవసరమైన పరిమితుల్లో మాత్రమే ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ టీవీలు, సినిమాలు, కెమెరాలను కూడా భర్తీ చేసిందని, ఇది ఇప్పుడు జీవితంలో ప్రధాన సాధనంగా మారిందని చెప్పారు. అయితే దాని వాడకంలో నియంత్రణ అవసరమని హెచ్చరించారు. అతిగా మొబైల్ వాడటం వల్ల శరీర ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, కళ్లకు, మెదడుకు భారం పెరుగుతోందని వివరించారు. విద్యార్థులు మొబైల్‌ను తెలివిగా వినియోగించుకోవాలని, తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని పుస్తక పఠనం మరియు జ్ఞానార్జన పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్.





**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 12**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ కార్యక్రమం" 2025 అక్టోబర్ 13 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై అక్టోబర్ 13 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి అమానుషం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిల్లి రాజు

**విజయపురిసౌత్ : అక్టోబర్ 12 ఆదివారం (లక్ష్యం న్యూస్)**




సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి పై దాడి అమానుషం అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిల్లి రాజు అన్నారు. ఆదివారం విజయపురిసౌత్ లోని అంబేద్కర్ సెంటర్ లో స్థానిక మాల మహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. అనంతరం పిల్లి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ ను అవమానించే విధంగా కుట్రలు జరుగుతున్నాయని అగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ను రాజకీయాల అవసరాల కోసం వాడుకుంటే సహించబోమన్నారు. దేశ వ్యాప్తంగా దళితులపై కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య, నరసరావుపేట నియోజకవర్గ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, మాచర్ల నియోజకవర్గ అధ్యక్షుడు దాసి. మల్లికార్జున రావు, పిల్లి , రాజబాబు, సి. హెచ్. శ్రీనివాసరావు, పత్తి. రామచంద్రరావు, నరసింహ మూర్తి, మీసాల. వెంకటేశ్వర్లు, బండి. నాగేశ్వరరావు, పురాణం. శ్రీను, రాఘవ, రామకృష్ణ, కట్టా. రాజు తదితరులు పాల్గొన్నారు

# దామినేడు ఇంద్రమ్మ గృహాలలో భారీ కార్డన్ సెర్చ్




**– వాహనాల స్వాధీనం, నిందితుడు అరెస్ట్.**

**– డి.ఎస్.పి ప్రసాద్, తిరుచానూరు సిఐ సునీల్ కుమార్**

**తిరుచానూరు, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ ఇళ్లలో ఆదివారం ఉదయం పోలీసులు భారీ స్థాయిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం తనిఖీలలో ప్రతి ఇంటిని, అద్దె గదులను, వాహనాలను సమగ్రంగా పరిశీలించి, దామినేడు కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. బయట ప్రాంతం నుంచి వచ్చే వ్యక్తులు ఎక్కువ శాతం వస్తూ ఉంటారని ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని దామినేడు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ సునీల్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, డి.ఎస్.పి ప్రసాద్ ఆదేశాల మేరకు తామయుడు ఇందిరమ్మ గృహాలలో భారీ కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు, ఈ తనిఖీల్లో పోలీసులు 17 ద్విచక్ర వాహనాలు, 13 ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించి సరైన రికార్డులు సమర్పించలేకపోవడంతో చంద్రగిరి తిరుచానూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ ఆయన బృందం వాహనాలను స్టేషన్‌కు తరలించింది. ఇటీవలి వరుస చోరీల నేపథ్యంలో ఈ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మత్తు పదార్థాలు, నిషేధిత వస్తువుల కోసం ఇంటింటా సోదాలు జరిపారు. ఈ సందర్భంగా పెండింగ్ వారెంటు ఉన్న ఎన్ బి డబ్ల్యూ నిందితుడు కె. గణేష్ ఏ జోసెఫ్ ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దామినేడు ప్రాంత ప్రజలు పోలీసులు నిర్వహించిన ఈ చర్యకు సానుకూలంగా స్పందించారు. పోలీసులు ఇలాంటి తనిఖీలు తరచుగా జరపాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ లు అరుణ, జగన్నాథం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్సా డెమొక్రటిక్ ఆధ్వర్యంలో ఘన సన్మానించిన తంగిరాల సౌమ్య శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్




నందిగామ లో గత 20 సంవత్సరాలుగా స్థానిక నారాయణ ఆంగ్లో వేదిక్ ప్రైవేట్ స్కూల్లో, విద్యనందిస్తున్న టీచర్ మార్కాపూడి స్వరూప, బి.ఎస్.సి, బిఎడ్, ఎం.ఏ (తెలుగు) ఎం.ఏ (ఇంగ్లీష్) చదివి ,విద్యార్థుల పట్ల అవగాహనతో, గవర్నమెంట్ స్కూల్ లతో సమానంగా మంచి విద్యను అందిస్తూ గతం లో వరుసగా పట్టణస్థాయి,మండల స్థాయి మరియు ఇప్పుడు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా , అప్సా డెమొక్రటిక్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ సంస్థ కంచికచర్ల లోని మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ప్రభుత్వ విప్ సమక్షంలో సన్మానం గావించబడినది . ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో విశేషం కనపరిచిన , మార్కపూడి స్వరూప, మరియు తోటి సిబ్బంది వరుసగా సునీల , విజయలక్ష్మీ , రోహిణి మరియు రాజేంద్రప్రసాద్ సార్ లు రెండు నియోజక వర్గాలలోని 52 ప్రైవేట్ స్కూల్లలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయని,ఉపాధ్యాయులను అభినందించి, పేరు పేరు నా ఘనంగా సత్కరించారు

# కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ




**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 12**

ఆంధ్రయూనివర్సిటీ ఆవరణలో ఇనటెక్టుయల్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం వై ఎస్ ఆర్ సిపి కోటి సంతకాల సేకరణ, ప్రజా ఉద్యమం లో భాగంగా పోస్టర్ విడుదల చెయడం జరిగింది. ఈ సందర్బంగా ఇనటెక్ట్యుల్ విభాగం జిల్లా అధ్యక్షులు దేవరకొండ మార్కండేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రధానంగా తెలుగు దేశం ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. మేధావులు గ్రహించవల్సింది ప్రదానంగా మాజీ ముఖ్యమంత్రి, వై ఎస్ ఆర్ సి పి అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కరోనా సందర్బంగా ఏర్పడిన స్థితులను వాటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం లో అట్టడుగు వర్గాల వారికి వైద్య సదుపాయం అందుబాటులో వుండాలని,సరాసారి 16మెడికల్ కాలేజిల నిర్మాణానికి చెపట్టడం జరిగిందన్నారు. సాక్షత్తు అసెంబ్లీ స్పీకర్ ఐన అయ్యన పాత్రుడు జీ.వో,లు లేవని నిర్మాణంలో లేవని అసెంబ్లీలో తప్పుగా మాట్లాడడం దేవాలయం లాంటి అసెంబ్లీ ని అవమాన పర్చినట్టేనన్నారు. మద్యం పాలసి, మద్యం షాపులు అతిసుందరంగా ప్రవేశపెట్టి సామాన్యల ప్రాణాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంటేలెక్టుయల్ విభాగం అధ్యక్షులు పిల్లా అప్పారావు,ప్రధాన కార్యదర్శి జీవెజి సురేష్,ఉత్తర కార్యదర్శి రాధాకృష్ణ,ఆంధ్రయునివర్శిటి విద్యార్థి నాయకుడు మోహన్,దక్షిణ నాయకులు ఎం డి జాఫర్ అలీ,దక్షిణ కార్యదర్శి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ ఆర్ పండ్స్ అన్ని నిరుపయోగ..!





**ఎన్టీఆర్ జిల్లా,నందిగామ నియోజకవర్గం:–**

క్రక్స్ కంపెనీల నుండి వచ్చు సి ఎస్ ఆర్ పండ్స్ అన్ని నిరుపయోగ కరంగా మారుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రెండు ఫంక్షన్ హాళ్ళు కన్నా ఒక హాస్పిటల్ కట్టండి నందిగామ మండలం పెద్దవరం గ్రామం నందు ఉన్న క్రక్స్ బయోటెక్ కంపెనీ వారు పెద్దవరంలో ఒకే పంచాయితీలో రెండు ఫంక్షన్ హాల్ నిర్మించుట అవసరమా? అంటున్న పెద్దవరం గ్రామ ప్రజలు. పెద్దవరం గ్రామంలో గతంలో క్రక్స్ బయోటెక్ కంపెనీ వారు ఫంక్షన్ హాల్ నిర్మించడం జరిగింది మరలా అదే పంచాయతీలో పెద్దవరం శివారు చెరువు కొమ్ముపాలెంలో ఇప్పుడు రెండు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టడం అనేది దుర్మార్గం అంటున్న గ్రామ ప్రజలు పంచాయితీ హెడ్ క్వార్టర్ విలేజ్ అయినా పెద్దవరంలో కళ్యాణ మండపం ఉన్నప్పటికీ గ్రామానికి ఆనుకునే ఉన్న చెరువుకొమ్ముపాలెంలో మరొక ఫంక్షన్ హాల్ను నిర్మించడం అనేది విడ్డూరంగా ఉందని గ్రామ ప్రజలు వాపోతున్నారు గ్రామంలో అనుకోకుండా ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే కంపెనీ తరపున ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను స్థాపించి వారికి మెరుగైన వైద్యం అక్కడే అందించేటట్లు ఏర్పాటు చేయాలని చుట్టుప్రక్కల గ్రామాల్లో ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా టిడిపి నేత ఎన్ పార్థసారథి జన్మదిన వేడుకలు



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట)అక్టోబర్ 12**

తెలుగుదేశం పార్టీ నాయకులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భర్త ఎన్. పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం పట్టణంలోని మేరీ అనాథ వృద్ధాశ్రమంలో టిడిపి నేత ఆకుల కుబేరు మణి ఆధ్వర్యంలో టిడిపి నేత పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుబేరు మణి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ పార్థసారథి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా ఉంటూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బల్లి ముత్యాలయ్య,లక్ష్మీపతి,ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

సోమవారం ,13-10-2025

## గత,వైసీపీ ప్రభుత్వ, విధానంతో

## మెడిసిన్ విద్యార్థుల భవిష్యత్ అంధకారంలోకి

- పిపిపి విధానం పై వైసీపీ చర్చకు సిద్ధమామీడియా సమావేశంలో
- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



**కదిరి, అక్టోబర్ ,12, ( లక్ష్యం న్యూస్)**

గత వైసిపి ప్రభుత్వం విధానంతో మెడిసిన్ విద్యార్థుల భవిష్యత్తు అండాకారంలోకి వెళ్లిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ,వైద్య విద్యార్థులు భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని పిపిపి విధానం అమలు,వైద్య విద్యార్థులు సంవత్సరం పాటు నష్టపోకుడన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం ,రాష్ట్రంలోని 164 ఎమ్మెల్యే ల గురించి మాట్లాడేస్తాయి నీదాప్రజలకు నిరంతరం ఆపద్ధాలు చెప్పి ప్రజల్ని మభ్యపెట్టడం జగన్ నైజం, అన్నారు.పిపిపి విధానం అమలకు ఆజ్యం పోసింది జగన్,వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు మంచినీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు అన్నారు.అవగాహన కలిగిన వ్యక్తి చంద్రబాబు, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని వైద్య విద్యార్తులకు బాసటగా నిలుస్తున్నారు.ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్ కోసం అప్పట్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజులు రద్దు చేసిన ఘనత టీడీపీ కే దక్కుతుంది.తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరింది.ఇంజనీరింగ్ విద్యార్థులకు బాసటగా ఉండేందుకు రాష్ట్రంలో అనేక ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకొచ్చారు.చంద్రబాబు చొరవతో ఎంతో మంది ఉన్నత చదువులు చదివిన భారతీయులు అమెరికా కంపెనీల్లో ఉద్యోగాలలో స్థిరపడ్డారు.వైద్య విద్యార్థులు విద్యా సంవత్సరం లో ఒక సంవత్సరం వెనుకకి పడకూడదని విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని పిపిపి విధానం అమలకు శ్రీకారంపిపిపి విధానంలో మెడికల్ కాలేజీలో 110 సీట్లు అమలు కాబోతున్నాయి.జగన్ మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తామని గొప్పలు చెప్పి అమలు చేయకుండా ప్రజల సొమ్మును అడ్డగోలుగా దోచుకున్నారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను సైతం క్యూలో నిలబెట్టి వారి ద్వారా మద్యం అమ్మకాలు చేపట్టారు.జగన్ ఆయన సతీమణి భారతి మద్యం దుకాణాలు ద్వారా డబ్బులు దండుకున్నారు. మద్యం పై మాట్లాడే నైతిక విలువలు వైసీపీకి ఉన్నాయా అని సూటిగా ప్రశ్నించారు.నకిలీ మద్యం పై చంద్రబాబు తక్షణమే చర్యలు తీసుకున్నారు. కియా పరిశ్రమ లో కొరియన్ దేశస్తుడిని భయపెట్టిన ఘనత మీదే,చంద్రబాబు కి జగన్ కి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. గతంలో వైసిపి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కియా లో సైతం వసూళ్లకు పాల్పడ్డారు,మాజీ ఎమ్మెల్యే ప్రో క్యాష్ రెడ్డి పేదల ఇంటి నిర్మాణాలకు సంబంధించి డబ్బులు వసూలు చేస్తున్నారనీ ఎమ్మెల్యే ల పై అసత్య ఆరోపణలు చేస్తూన్నారు. నీకు దమ్ముంటే చర్చకు కదిరి కి రావాలని సవాల్ విసిరారు. సమావేశంలో కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, మాజీ సర్పంచ్ గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలు

## -అమడగూరు లో ఘనంగా



**అమడగూరు, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా అమడుగూరు మండలంలోని శతాబ్ది ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా విచ్చేసిన,చింతా శరత్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ, "సంఘం స్థాపన నుండి నేటి వరకు వంద సంవత్సరాల ప్రయాణంలో ప్రతి మండలంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాలు నిర్వహించాలని సంఘ నిర్ణయించింది. సమాజ నిర్మాణం, సంస్కృతి పరిరక్షణ, సేవా భావం ఇవే సంఘం యొక్క లక్ష్యాలు" అని తెలిపారు.అతను కొనసాగిస్తూ, "దేశవ్యాప్తంగా విద్యా రంగంలో %ూదీవూ%, ధార్మిక రంగంలో విశ్వ హిందూ పరిషత్, కార్మిక రంగంలో %దీమీ%, సేవా రంగంలో సేవా భారతి, ఉపాధ్యాయ రంగంలో %ూఖూూ%, రాజకీయ రంగంలో బిజెపి వంటి అనేక సంస్థలు సంఘ ప్రేరణతో దేశ సేవలో భాగమవుతున్నాయి. 500 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అయోధ్య శ్రీ రామమందిర నిర్మాణం కూడా సంఘ స్వయంసేవకుల త్యాగం, కృషితోనే సాధ్యమైంది" అని అన్నారు.ఈరోజు దేశంలో 1.5 లక్షలకుపైగా సేవా కార్యక్రమాలు సేవా భారతి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. వంద సంవత్సరాలుగా సంఘం దేశానికి వేలాది నాయకులను, కార్యకర్తలను అందించింది. వారిలోనే ఈరోజు దేశానికి ఇద్దరు ప్రధానమంత్రులు, 25 మంది ముఖ్యమంత్రులు, వేలాది మంది ప్రజాప్రతినిధులు ఉన్నారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నదంటే, దానికి మూలం సంఘం ఆలోచన, ప్రేరణ, సేవా భావమే" అని ఆయన పేర్కొన్నారు.అలాగే రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సంఘ సేవకులు కుటుంబ సమ్మేళనాలు, పంచ పరివర్తన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సున్నపాలి చంద్ర, రాము, బొట్టు స్వామి, సురేందర్ రెడ్డి, శేఖర , డా లక్ష్మీనారాయణ,నవీన్ కుమార్,రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు శివమూర్తికి

## లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు.

**తిరుపతి : అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు శివమూర్తి ను లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఆదివారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో భారతీయ సాంస్కృతిక ఉత్సవం 2025లో భాగంగా జరిగిన వే ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలను ఫౌండర్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జర్నలిజంతో పాటు ఉత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు సీనియర్ పాత్రికేయులు శివ మూర్తి ని మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివమూర్తి మాట్లాడుతూ వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య సేవలను కొనియాడారు. సమాజసేవకులను గుర్తించి ఉత్తమ పురస్కారాలు అందజేయడంతో వారు మరింత ఉత్సాహంగా ముందుకు వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిమిక్రీ విజయ్ కుమార్, నల్ల రాధాకృష్ణ, ఎంపీ ప్రసాద్, లింగుట్ల రమేష్ నాథ్, రాష్ట్రంలోని ప్రముఖులు, జర్నలిస్టుల, స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- అర్జీలను "meekosam.ap.gov.in" వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు
- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, అక్టోబరు 12:- ( లక్ష్యం న్యూస్)

ఈ నెల 13న సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "meekosam.ap.gov.in" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు.అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దళితుడు కొత్తూరు తహసీల్దారు పై దాడి చేసిన

## అగ్రకుల పెత్తందార్లు పై SC/ST అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి,

- దాడి కి పాల్పడిన అగ్రకుల పెత్తందార్లు అరుబోయి కమల, దేవాడ చంద్రశేఖర్, సనపల రవికుమార్ పై %ూజ/ూ% అట్రాసిటీ చట్టం ప్రకారం హత్యానేరం కేసులు నమోదు చేసి తక్షణమే జైల్లో పెట్టాలి
- దళితుడు కొత్తూరు తహసీల్దారు బాలకృష్ణ గారి పై నిందితులు పెట్టిన తప్పుడు కేసును దర్యాప్తు నిలుపుదల చేసి రద్దు చేయాలి
- కొత్తూరు తహసీల్దారు బాలకృష్ణ కి రక్షణ కల్పించాలి ఖండించిన - జిల్లా దళిత హక్కులపోరాట సమితి ప్రధాన కార్యదర్శి యడ్ల.గోపి



**శ్రీకాకుళం జిల్లా టెక్కలి, అక్టోబర్ 12,( లక్ష్యం న్యూస్)**

దళితుడైనా కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణ పై దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు చేపట్టలని శ్రీకాకుళం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి యడ్ల.గోపి డిమాండ్ చేశారు ఈయన తన కార్యాలయం లో మాట్లాడుతూ అక్టోబర్ 10 న మధ్యాహ్నం సమయంలో శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం తహసిల్దార్ బాలకృష్ణ పై అదే మండలానికి చేసింది బలద. నివాసి అరుబోయి కమల బలద లో 0.3 సెంట్లు స్తలం కి ఫిజుబులిటి సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ కి దరఖాస్తు చేసుకున్నారు, ఈ స్తలం పై పరిశినల చేయండి అని విఆర్వో కి రాసారు, విఆర్వో పరిశీలన చేసి ఆ స్థలం సంత పొరంపోగు అని తహసీల్దార్ కి నివేదిక ఇచ్చారు, సంత ఫోరంఫోగు కి ఫిజుబులిటి ఇవ్వలేం ఎందుకంటే అది ప్రభుత్వ స్థలం కాబట్టి అని తహసీల్దార్ కమల కి చెప్పారు. ఎలాగైనా ఫిజుబులిటి సంపాదించాలి అనే నెపంతో విఆర్వో మాట్లాడి పక్కా జిరాయితి నెంబరు వేసి విఆర్వో మరల తహసిల్దార్ కి పెట్టారు, దీనిని కూడా తహసీల్దార్ సంతకం పెట్టకుండా వెనక్కి పంపించేవారు, దీనిని జీర్ణించుకోలేని అరుబోయి కమల తహసీల్దారు కి మీకు ఏమైనా ఫార్మాలిటీస్ ఉంటే ఇస్తాను సంతకం పెట్టండి అని బాలకృష్ణ కి ఆఫర్ వేసింది సున్నితంగా ఆ ఆఫర్ నీ కూడా తహసీల్దార్ తిరస్కరించారు, ఈ సమాధానం విన్న కమల తట్టుకోలేక చివరికి వాళ్ళ అల్లుడు నీ రంగంలోకి దింపి నన్ను రూమ్ కి రమ్మన్నాడు అని తప్పుడు ఆరోపణ చేసి కొత్తూరు తహసిల్దార్ కార్యాలయంలో దూసుకొని వెళ్ళి తహసీల్దారు పై దుర్భుప్రవర్తన చేశారు, మళ్ళీ కొద్దిసేపటికి కలిగాం సర్పంచ్ సనపల రవికుమార్ మరియు శ్రీకాకుళం నుండి దేవాడ చంద్రశేఖర్ మరియు వారి అనుచర ఘనం ఒక్కసారిగ తహసిల్దార్ ఉన్న ఛాంబర్ లోకి వెళ్ళి వారి కార్యాలయం ఉన్న ఉద్యోగులందరి భయభ్రాంతులకు గురిచేసి తహసిల్దార్ బాలక్రిష్ణ పై దాడి చేశారు , బాలకృష్ణ పీకపట్టుకొని దేవాడ చంద్రశేఖర్ సనపల రవికుమార్ అరుబోయి కమల అల్లుడు హత్య చేయబోయారు, తోటి సిబ్బంది మేలుకొని వెంటనే వారందర్నీ బయటికి తెచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు, ఒక పోరంపోగు స్థలం కోసం ఫిజుబులిటి కోసం ఒక తహసీల్దారు పై దాడి ఇంత దారుణానికి వడిగట్టిన ఆరోబోయి కమల, సనపల రవికుమార్, దేవాడ చంద్రశేఖర్ వారి అనుచరుల పై తక్షణమే అరెస్టు చేయాలి లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలకు దళిత ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పీల్పుఇవ్వల్సి వస్తుందని హెచ్చరించారు.

# జీడి కార్మికులకు న్యాయం చేయాలి.

- సత్య సాయి క్యాష్యూ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి.




**శ్రీకాకుళం జిల్లా పలాస:టెక్కలి, అక్టోబర్ 12,( లక్ష్యం న్యూస్)**

జీడీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేసేందుకు జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని,సత్య సాయి క్యాష్యూ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీ.ఐ.టీ.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి యన్. గణపతి, ఉపాధ్యక్షులు కె. కేశవరావు, జీడి సంఘం నాయకులు జి. బాలమ్మ డిమాండ్ చేశారు.శనివారం మందస లోని సారంగిపురం, ఆర్. కె. పురం పరిధిలో గల జీడి, రైస్ మిల్లు కార్మికులతో నిరసన ర్యాలీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్య సాయి యాజమాన్యం గత 10 నెలల నుండి పని ఇవ్వకుండా కార్మికులకు ఇబ్బందికి గురి చేయడం సరైనది కాదని అన్నారు.పని ఇవ్వలేని యెడల గ్రాడ్యూటి, ఇతర కాంపన్ శేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు పని ఇవ్వకుండా అనధికారికంగా షెడ్డులలోకి పిక్కలు తరలించి పని చేసుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. వప్పొందం ప్రకారం బోనస్ చెల్లిచకుండా వ్యత్యాసం చూపుతున్నారని అన్నారు. అన్ని చట్టాలను ఉల్లంగిస్తున్న యజమానులపై జిల్లా అధికార యంత్రాంగం ఏ చర్యా తీసుకోకపోవడం వల్లనే ఇటువంటి చర్యలుకు పాల్పడుతున్నారని అన్నారు. పరిశ్రమలలో మౌలిక సౌకర్యాలు లేకుండా కనీసం భద్రతా చర్యలు కూడా అమలు చేయకుండా కార్మికులను హెరాష్ చేస్తున్నారని తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగం పరిశ్రమలలో పూర్తి స్థాయిలో పని కల్పించాలని,పి యఫ్, ఇ యస్ ఐ అమలు చేయాలని, మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రీ సత్య సాయి క్యాష్యూ యాజమాన్యం కార్మికులకు ఈ నెల 20 వ తేది లోగా పరిష్కారం చూపని యెడల 21 న యజమాని ఇంటి వద్ద నిరవధిక నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. రైస్ మిల్లు కార్మికులకు వేతనాలు ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.మిల్లుడ్రైవర్లు వేతన సవరణ వెంటనే చేయాలని కోరారు. కార్యక్రమంలో జీడి రైస్ మిల్లు కార్మికులు నాయకులు కె. శాంతమ్మ, బి. భారతి, కుమారి, ధనలక్ష్మి, డి. లక్ష్మి,కె కృష్ణారావు,బి మల్లేసు, ఆర్ ఏకాశీ తో పాటు జీడి, రైస్ మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లో కల్తీ మద్యం అందించిన సియం చంద్రబాబు

- రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలు పై జిల్లా ఎక్సైజ్ శాఖ కి వినతి పత్రం అందించిన- వైస్సార్సీపీ మహిళా నాయకరాల్లు

**ఇచ్ఛాపురం: టెక్కలి అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాల అధికమయ్యాయని బెల్ట్ షాపులను ఎక్కడ ఆక్కడ పుట్టగొడుగుల వెలుస్తున్నారని రాష్ట్రంలో మద్యం వ్యాపారానికి సంబంధించి వాస్తవాలు ఇలా ఉన్నాయు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి వినత పత్రం అందజేశారు,ఉలాల భారత దివ్య యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇచ్ఛాపురం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాలంలో "ప్రెసిడెంట్ మెడల్", "గవర్నర్ రిజర్వ్", "బూమ్ బూమ్", "పవర్ స్టార్", "లెజెండ్" వంటి 254 మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారు.రాష్ట్రంలో ఉన్న 20 డిస్టిలరీలలో 14 చంద్రబాబు పాలనలోనే అనుమతించబడ్డాయి.2014%-%19 మధ్య లిక్కర్ విక్రయాలు 2.88 కోట్ల కేసుల నుండి 3.84 కోట్ల కేసులకు పెరిగాయి. బీర్ విక్రయాలు 1.74 కోట్ల కేసుల నుండి 2.77 కోట్ల కేసులకు పెరిగాయి. ఎక్సైజ్ మంత్రిగా ఉన్న జవహర్ బీర్ను "హెల్త్ డ్రింక్" అంటూ ప్రచారం చేశారు. అయప్ప మాల వేసుకునే వారు మందు త్రాగకపోవడంతో ఆదాయం తగ్గిపోతోందని అప్పటి ముఖ్యమంత్రి బాధపడ్డారు. 2015లో చీకటి జీవోల ద్వారా బార్లు, మద్యం దుకాణాలపై ప్రివిలేజ్ పన్ను రద్దు చేసి రాష్ట్ర ఖజానాకు ?5,200 కోట్ల నష్టం కలిగించారు (కాగ్ నివేదిక ప్రకారం) చెప్తుంది,ఇచ్ఛాపురం మహిళా అధ్యక్షురాలు, మండలం ఎంపీపీ బోర పుష్పం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి,2019 అక్టోబర్ 1 నుంచి మద్యం దుకాణాలను ప్రభుత్వపరం చేశారు.4,380 ప్రైవేట్ లిక్కర్ షాపులను 2,934కి తగ్గించారు.43,000 బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేశారు.పర్మిట్ రూమ్లను రద్దు చేశారు.లిక్కర్ విక్రయాలు 3.84 కోట్ల కేసుల నుండి 3.32 కోట్ల కేసులకు (14%) తగ్గాయి.బీర్ విక్రయాలు 2.77 కోట్ల కేసుల నుండి 1.12 కోట్ల కేసులకు (60%) తగ్గాయి.రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసి మద్య వ్యసనానికి ప్రత్యామ్నాయం చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఉలాలా భారతీ దివ్య యాదవ్,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కామేశ్వరి, ఇచ్ఛాపురం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మరియు ఎంపీపీ బోరా పుష్ప,పాతపట్నం మహిళా అధ్యక్షురాలు సుశీల, లోద్దపుట్టి 2 ఎంపీటీసీ ఆశి మందాగిని,పి. గీత, పి మీనా ఇతరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ రోజుకు ముందే ఎం వడ్డిపల్లి మరియు దేవల నాయక్ తండా వీధిలైట్లు దీపావళి కాంతులు

**తలుపుల, అక్టోబర్ 12,( లక్ష్యం న్యూస్)**

తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి పంచాయతీ లో %ఎ%. వడ్డిపల్లి గ్రామంలో 10 సంవత్సరాల నుంచి వీధిలైట్లు పనిచేయడం లేదు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టి కి చెందిన టిడిపి యువ నాయకుడు కొవ్వూరు కొండారెడ్డి కి మా సమస్యను తెలియజేసినాము.అలాగే పెద్దన్నవారిపల్లి పంచాయతీ సెక్రటరీ,స్పందించి వెంటనే %ఎ%. వడ్డిపల్లి గ్రామం కు 11 పొల్లు కు వీధిలైట్లు మరియు కరెంటు ఒగిరి దానికి సంబంధించిన సామాగ్రి అలాగే దేవల నాయక్ తండ కూడా 8 వీధిలైట్లు మరియు వాడికి సంబంధించిన సామాగ్రి కొవ్వూరు కొండారెడ్డి టిడిపి సీనియర్ కార్యకర్త %ఎ%. వడ్డిపల్లి %ని%. శేషాద్రి కి అందజేసినాడు. అలాగే గోపీనాథ్ పంచాయతీ సెక్రెటరీ సార్ కు ధన్యవాదములు తెలియజేస్తున్నాము. కూటమి ప్రభుత్వంలో దీపావళి పండుగ రోజుకు ముందే ఎం వడ్డిపల్లి మరియు దేవల నాయక్ తండా వీధిలైట్లు దీపావళి కాంతులు వెలగబోతున్నాయి. ఎం వడ్డిపల్లి గ్రామ ప్రజలు టిడిపి యువ నాయకుడు కు కొవ్వూరు కొండారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము .తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి పంచాయతీ లో %ఎ%. వడ్డిపల్లి గ్రామంలో 10 సంవత్సరాల నుంచి వీధిలైట్లు పనిచేయడం లేదు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టి కి చెందిన టిడిపి యువ నాయకుడు కొవ్వూరు కొండారెడ్డి కి మా సమస్యను తెలియజేసినాము.అలాగే పెద్దన్నవారిపల్లి పంచాయతీ సెక్రటరీ సారు స్పందించి వెంటనే %ఎ%. వడ్డిపల్లి గ్రామం కు 11 పొల్లు కు వీధిలైట్లు మరియు కరెంటు ఒగిరి దానికి సంబంధించిన సామాగ్రి అలాగే దేవల నాయక్ తండ కూడా 8 వీధిలైట్లు మరియు వాడికి సంబంధించిన సామాగ్రి కొవ్వూరు కొండారెడ్డి టిడిపి సీనియర్ కార్యకర్త %ఎ%. వడ్డపల్లి %ని%. శేషాద్రి కి అందజేసినాడు. అలాగే గోపీనాథ్ పంచాయతీ సెక్రెటరీ సార్ కు ధన్యవాదములు తెలియజేస్తున్నాము. కూటమి ప్రభుత్వంలో దీపావళి పండుగ రోజుకు ముందే ఎం వడ్డిపల్లి మరియు దేవల నాయక్ తండా వీధిలైట్లు దీపావళి కాంతులు వెలగబోతున్నాయి. ఎం వడ్డిపల్లి గ్రామ ప్రజలు టిడిపి యువ నాయకుడు కు కొవ్వూరు కొండారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము .

# కడప నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**కడప, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**
కడప నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన ?8,48,265 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప, మాధవి ,పాల్గొని, లబ్ధిదారుల చేతుల మీదగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ప్రతి అవసర సమయంలో ప్రజల పక్కన ఉండేందుకు కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రజాహిత పాలన వల్లే ఈ సహాయం తక్షణమే అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. చెక్కుల పంపిణీ ద్వారా కడప ప్రజలకు అండగా నిలిచిన సీఎం నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక ధన్యవాదాలు.

# నిరుపేద కుటుంబంలో పుట్టి ఎందరికో విద్య అందించిన ఈశ్వరయ్య అందరికి ఆదర్శం

## - విద్యారంగంలో ఈశ్వరయ్య సేవలకు భారత్ యూనివర్సిటీచే గౌరవ డాక్టరేట్

## - ఘనంగా సన్మానించిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**
ఎందరికో విద్య అందించి సమాజ సేవలో తనకు అంటూ గుర్తింపు పొందిన ఈశ్వరయ్య ఎందరికో ఆదర్శం అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కొనియాడారు. విద్యా రంగంలో ఈశ్వరయ్య సేవలకు గాను నీతి ఆయోగ్ పర్యవేక్షణలో నడిచే న్యూఢిల్లీలోని భారత్ వర్చువల్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్లు - 2025 సంవత్సరానికి గౌరవ డాక్టరేట్ ఆవార్డు ఇచ్చిన సందర్భంగా ఆదివారం మదనపల్లె అవెన్యూ రోడ్డు లోని వైసిపి కార్యాలయంలో నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కురబలకోట మండలం తెట్టు గ్రామం ఎనుములవారిపల్లెకు చెందిన బి.ఈశ్వరయ్య కు జాతీయ స్థాయిలో న్యూఢిల్లీలోని భారత్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఆవార్డుతో ఘనంగా సత్కరించిందని వివరించారు. ప్రముఖ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి స్థాపించిన రిషివ్యాలీ స్కూల్లో విద్యను అభ్యసించి, మదనపల్లె బీటీ కళాశాలలో డిగ్రీలో గోల్డ్ మెడల్ గా నిలిచి, ఎంఏ, బీఈడీ చేశారు. రిషివ్యాలీ రివర్ స్కూల్లో టీచర్‌గా ఆ తర్వాత హెడ్మాస్టర్ గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత నాంది పౌండేషన్లో హైదరాబాదులో ఎడ్యుకేషనల్ రీసోర్సు పర్సన్ మేనేజర్ గా, హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో న్యూఢిల్లీ లోని మధుర కేంద్రంగా జాతీయ స్థాయిలో ప్రిన్సిపాల్ గా , డైరెక్టర్ గా పనిచేశారు. న్యూఢిల్లి లోని రాజీవ్ గాంధీ పౌండేషన్లో సౌత్ ఇండియా హెడ్ గా పదేళ్ల పాటు పనిచేశారు. అంతేగాకుండా ఎన్సీఈఆర్టీలో రీసోర్సు పర్సన్ ఏడేళ్లుగా కొనసాగుతున్నారు. విద్యా రంగంలో ఇతని సేవలను గుర్తించి గత ప్రభుత్వం ఇతనికి రాష్ట్ర స్థాయిలో విద్యా సంస్కరణల కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ రీపార్మ్స్ కమిటీలో రెగులేటరీ, మానిటరింగ్ కమిషన్ కమిటీ సభ్యుడిగా స్థానం కల్పించింది. అప్పట్లో ఎల్కేజీ నుండి పీజీ వరకు చదువు సంధ్యలు ఎలా ఉండాలన్న దానిపై ఈ కమిటీ గత ప్రభుత్వానికి నివేదిక సమర్పణలో కీలకంగా వ్యవహరించారు. తత్ఫలితంగా పాఠశాలల్లో నాడు-నేడు, నూతన సిలబస్, మధ్యాహ్న భోజనంలో మార్పులు. ఇద్దరు ఎంఈఓలు లాంటి విధి విధానాలు అమలు కావడానికి వీరి నివేదికే ఆధారంగా నిలచింది. రాష్ట్రంలోని అన్ని డైట్ కళాశాలలు తిరిగి పరిశీలించారు. విద్యా రంగంలో ఇతని సేవలకు గాను నీతి ఆయోగ్ పర్యవేక్షణలో నడిచే న్యూఢిల్లీలోని భారత్ వర్చువల్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్లు 2025 సంవత్సరానికి ఇతన్ని గౌరవ డాక్టరేట్ ఆవార్డుతో ఘనంగా సత్కరించడం, గౌరవ డాక్టరేట్ అవార్డు విద్యా వ్యవస్థ గొప్పతనమని తెలిపారు. పేదరికాన్ని జయించడానికి చదువుకు మించిన ఆయుధం లేదన్నారు. ప్రస్తుతం విశ్వం విశ్వం గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా సేవలందిస్తున్నాడని వెల్లడించారు.

# ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంత సాధ్యం ౹ దైవం చెంతన ప్రశాంతత లభిస్తుంది ౹ మదనపల్లె మండలం కొత్తవారిపల్లి గ్రామ పంచాయతీ రెడ్డిగానిపల్లిలో శ్రీ మహాగణపతి సుబ్రహ్మణ్య పార్వతి శివలింగ సహిత నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహొత్సవంలో పాల్గొన్న మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్...

**మదనపల్లె, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**
దైవం చెంతన ప్రశాంతత లభిస్తుందని, భారతదేశంలో ఎన్ని మతాలు, కులాల వున్న ఒకరినొకరు గౌరవించుకుని భక్తి భావంతో మెలగడమే ఐక్యకు చిహ్నం అని వైసిపి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె మండలం కొత్తవారిపల్లి గ్రామ పంచాయతీ రెడ్డిగానిపల్లిలో శ్రీ మహాగణపతి సుబ్రహ్మణ్య పార్వతి శివలింగ సహిత నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహొత్సవంలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్దానిక వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి వారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి సుబ్రహ్మణ్యం, మదనపల్లె నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు నాగరాజు, మదనపల్లె మండల ఉపాధ్యక్షులు రామమూర్తి, ఎస్.కృష్ణప్ప, ఓ.శివ శంకర్, రామ్మోహన్, రాజన్న, చిన్నపన్న స్దానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# అరిగిలవారిపల్లెలో 2025 డిఎస్సి ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**చంద్రగిరి అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**
తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం,పనపాకం పంచాయతి,అరిగిలవారిపల్లెలో 2025 డిఎస్సీలోఎంపిక అయిన ఎనిమిది మందిని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అరిగిల రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘణంగా సన్మానించారు. వివరాలు ఇలాఉన్నాయి ఎపి మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా బి లిషా నందని గంగాధర్,స్కూల్ అసిస్టెంట్ గా దళవాయి సూర్య లోకనాధం,పిడి(పిఇటి)గా బొజ్జా సుమలత చిరంజీవి,యస్ జిటి (ఉపాధ్యాయులు)గా కె.డిలీప్ కుమార్,దళవాయి సురేంద్ర,ఆవుల కళ్యాణి,అరిగెల బానుప్రకాష్, డి.మహేష్,ఎంపికైన ఎనిమిది మందికి ఘనంగా సత్కరించారు. పనపాకం పంచాయతీలోని పాతపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అరిగెల రామచంద్రయ్య,ఉపాధ్యాయ వృత్తిపై గౌరవంతో,గ్రామంలోని మిగిలిన వారు కూడా ఇలాగా ఉద్యోగాలు సాధించాలని లక్ష్యంతో అరిగిలవారిపల్లె గ్రామంలో ఎంపికైన ఎనిమిది మంది శాలవా,సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటో, స్వీట్ బాక్స్ లను ఆదివారం ఉదయం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే గ్రామంలో ఎనిమిది మంది 2025 డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తిలో ఎంపిక కావడం గ్రామానికే కాదు జిల్లాకే గర్వకారణమని ఆయన అన్నారు. డియస్సీలో ప్రయత్నం చేసి కాకుండా ఆఫ్ మార్కు,ఒక మార్కు తో అర్హత సాధించలేని అభ్యర్థులు కూడా ఉన్నారంటే అతిశయోక్తి కాదన్నారు. వచ్చే డీఎస్సీలో మిగిలిన వారందరూ కూడా ఉపాధ్యాయులుగా ఎంపిక అవ్వాలని ఆశిస్తున్నానన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించే విధంగా లక్ష్యసాధనలో ముందుకెళ్లాలన్నారు. మీ తల్లిదండ్రుల పడిన కష్టాలను మీరు పడకుండా మంచిగా చదువుకొని ప్రయోజకుల అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఇంతమంది ఉపాధ్యాయులను సన్మానిస్తా ఉంటే తనకు గర్వంగా ఉందని అన్నారు. తాను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులుగా ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పానని అందులో ఎందరో ప్రయోజకులయ్యారన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులందరూ మీ సారథ్యంలో ఎందరో విద్యార్థులను సన్మార్గంలో విద్యను నేర్పి వారు మంచి ప్రయోజకులుగా అయ్యేందుకు మీరు కృషి చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఆవుల క్రిష్ణయ్య(గార్డు)గేనే సుబ్బయ్య,జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్,అరిగిల కృష్ణ,బీమరాజు,స్థానిక ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# "బాలాజీ రైల్వే డివిజన్" సాధన - మనందరి బాధ్యత!

## రాయలసీమ అభివృద్ధి దిశగా

## తిరుపతి ప్రజల ఏకకంఠ శపథం

తిరుపతి, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)
రాయలసీమ అభివృద్ధి దిశగా తిరుపతి నగరంలో ఆదివారం జరిగిన "బాలాజీ రైల్వే డివిజన్ సాధన సభ" ఘనంగా నిర్వహించబడింది. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో జరిగిన ఈ సమావేశానికి నగరంలోని రాజకీయ నాయకులు, కార్మిక సంఘాలు, ఆటో యూనియన్ నాయకులు, వివిధ రంగాల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభకు అధ్యక్షత వహించిన కుప్పాల గిరిధర్ కుమార్ మాట్లాడుతూ .."బాలాజీ రైల్వే డివిజన్ సాధన మన అందరి బాధ్యత. ఇది పార్టీ, కుల, మత భేదాలకు అతీతమైన ప్రజా ఉద్యమం కావాలి. తిరుపతి పుణ్యక్షేత్రం వద్దే ఈ కొత్త డివిజన్ ఏర్పడడం వల్ల రాయలసీమ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెడుతుంది," అని అన్నారు. ఎక్స్ ఎమ్మెల్యే చెంగాలరాయులు, నవీన్ కుమార్ రెడ్డి, జనసేన నాయకుడు కృష్ణయ్య తదితరులు మాట్లాడుతూ ... "బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పడితే రాయలసీమ ప్రాంతానికి శాశ్వత ఆర్థిక బలం లభిస్తుంది. తిరుపతి నుంచి కడప, అనంతపురం, కర్నూలు ప్రాంతాల వరకు ఉపాధి, వ్యాపార, పర్యాటక అవకాశాలు విస్తరించుతాయి. ఈ అంశాన్ని అన్ని పార్టీ పార్లమెంట్ సభ్యులు ఒకే వేదికపై కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి," అని విజ్ఞప్తి చేశారు. బిజెపి, టిడిపి, జనసేన కూటమి సంయుక్తంగా రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రసంగిస్తూ,"మోదీ గారి నేతృత్వంలో దేశ వ్యాప్తంగా రైలు, రోడ్డు, విమాన కనెక్టివిటీ పెరిగింది. అదే విధంగా, తిరుపతిలో బాలాజీ డివిజన్ ఏర్పాటు అయితే కేంద్ర నిధులు సులభంగా అందుబాటులోకి వస్తాయి. దీని ద్వారా స్థానికులకు ఉపాధి, గృహనిర్మాణం, రవాణా రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయి," అని వివరించారు. పోస్టల్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ,"కొత్త రైల్వే డివిజన్ ఏర్పడితే తిరుపతి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు '%% కేటగిరీ స్టేటస్' లభిస్తుంది. దీని వలన ఇంటి అద్దె భత్యం (%ఎ=ూ%) 18% వరకు పెరుగుతుంది," అని తెలిపారు. తిరుపతి నగర కూటమి ప్రతినిధులు మాట్లాడుతూ,"బాలాజీ రైల్వే డివిజన్ అనేది ఒక భౌగోళిక పరిపాలనా మార్పు మాత్రమే కాదు %-% ఇది రాయలసీమ ఆర్థిక పునరుజ్జీవనానికి పునాదిగా నిలుస్తుంది. ప్రతి తిరుపతి వాసి ట్విట్టర్, సోషల్ మీడియా ద్వారా రాయలసీమ కోసం బాలాజీ రైల్వే డివిజన్ ఉద్యమానికి మద్దతు తెలపాలి," అని పిలుపునిచ్చారు. కుప్పాల గిరిధర్ కుమార్ మరియు ఆయన నేతృత్వంలోని స్టీరింగ్ కమిటీ సభ్యులు ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నందుకు ప్రజలు, నాయకులు అభినందనలు తెలిపారు. "బాలాజీ రైల్వే డివిజన్ సాధన కేవలం ఒక డిమాండ్ కాదు - ఇది రాయలసీమ గౌరవానికి ప్రతీక," అని సమావేశం ఏకకంఠంగా తీర్మానించింది. సోషల్ మీడియాలో ప్రజా ఉద్యమం. డివిజన్ ద్వారా రాయలసీమ ఉపాధి, పర్యాటక, ఆర్థిక అభివృద్ధి ప్రభావం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల %ఎ=ూ% పెరుగుదల ప్రయోజనం ఉంటుందిని తెలిపారు.

# సామాన్యుడి చేతిలో వజ్రాయుధం సమాచార హక్కు చట్టం..

**పీలేరు:-అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**



భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) ప్రకారం సమాచార హక్కు ప్రాథమిక హక్కు అని ఆర్టీఐ కార్యకర్త తుమ్మల ధరణ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1976లో రాజ్ నారాయణ్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఆర్టికల్ 19 ప్రకారం సమాచార హక్కును ప్రాథమిక హక్కుగా పరిగణిస్తామని తీర్పు ఇచ్చింది భారత ప్రజాస్వామ్యంలో ప్రజలే యాజమాన్యులు మరియు ప్రభుత్వం పనితీరు గురించి తెలుసుకొనే హక్కు వారికి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని,పెంపొందించ డంతో పాటు పాలనా వ్యవహారాల్లో గోప్యతను నివారించి ప్రభుత్వ విధానాలను ప్రజలు తెలుసుకొనేలా రూపొందించిన చట్టమే సమాచార హక్కు (స. హ.) చట్టం దీని ప్రకారం పౌరులు కోరుకున్న సమాచారాన్ని ప్రభుత్వ అధికారుల నుంచి పొందవచ్చు ఇది ప్రభుత్వ పాలనలో బాధ్యతాయుత విధానానికి అవకాశం కల్పిస్తుంది దీన్ని ఉపయోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడమేకాక అవినీతిని అరికట్టోచ్చు పారదర్శకతను పెంపొందించే విషయంలో ప్రపంచంలోనే అత్యుత్తమమైందిగా మన స.హ. చట్టం పేరుగాంచింది సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా కీర్తి గడించిన ఈ చట్టం మన దేశంలో అక్టోబర్ 12న అమల్లోకి వచ్చిందని దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి,పౌర సమాచారం అధికారి,అప్పిలేట్ అధికారుల పేర్లు వారి ఫోన్ నెంబర్లను ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంచాలని డిమాండ్ చేశారు

# చింతల మల్లేసు కుటుంబానికి

## పరామర్శ చేసిన - హరి ప్రసాద్, రామకృష్ణ



**కోటబొమ్మాళి, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**
మండలంలోని కురుడు పంచాయతీ పాకివలస గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ కార్యకర్త, ప్రస్తుత రేషన్ డీలర్ చింతల సింహాచలం తండ్రి చింతల మల్లేశ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి శనివారం నాడు పి.ఎన్.సి.ఎస్. మాజీ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "చింతల మల్లేశ్ మండలంలో అందరితో స్నేహపూర్వకంగా మెలిగిన నాయకులని ఆయన సేవలు మరిచిపోలేనివన్నారు. ఇక ఆయనతో పాటు మాజీ ఎం.పి.పి తర్ర రామకృష్ణ, సిమ్మ నారాయణరావు, గుండ లక్ష్మణరావు, పల్లి రాంబాబు, పలువురు నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శర్మకు సన్మాన శుభాకాంక్షలు

**ప్రజాసేవలో మరింత ముందుకు... నాయకుల ఆకాంక్ష.**




**పెండ్లిమర్రి,అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (%ూజుజ%) సభ్యుడిగా నియమితులైన సందర్భంగా కాశీభట్ల సాయినాథ్ శర్మ కు నల్లింగాయ పల్లె దౌలతాపురం, వాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సాయినాథ్ శర్మ భవిష్యత్తులో పార్టీని బల పరచడంలో కీలకపాత్ర పోషిస్తారని, ప్రజలకు మరింత చేరువవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ సాయినాథ్ శర్మను ఘనంగా సన్మానించి, ప్రజా సేవకై మరింత పునరంకితం కావాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో ప్రజల భద్రతకు 'విజిబుల్ పోలీసింగ్'




**కడప, అక్టోబర్ 12,( లక్ష్యం న్యూస్)**
జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. వాహనాల తనిఖీలు:అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అవగాహన:ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచిస్తున్నారు. రహదారి భద్రత నిబంధనలులి: రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. నియమ ఉల్లంఘనలపై కఠిన చర్యలులి: సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం ,13-10-2025

# నకిలీ మద్యంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట

## - సోమవారం (అక్టోబరు 13) అన్ని నియోజకవర్గాల్లో నిరసన

## - స్థానిక ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రాల సమర్పణ...

**తాడేపల్లి: అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలా మార్చి, రాష్ట్రమంతా సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తున్న అధికార తెలుగుదేశం పార్టీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట పట్టింది. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్‌సీపీ కార్యాచరణ చేపట్టింది. అందులో భాగంగా సోమవారం (అక్టోబరు 13) నాడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోని ఎక్సైజ్ కార్యాలయాల ఎదుట పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అనంతరం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు వైయస్సార్‌సీపీ నాయకులు వినతిపత్రాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాప్‌ల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్ద వారున్నా అరెస్టు చేయాలని.. నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని.. నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని.. వైన్‌షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని.. మద్యం షాప్‌లను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని.. బడులు, గుడులు, పబ్లిక్ ప్లేస్‌ల్లో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌లు, బార్ల లైసెన్సులు రద్దు చేయమని ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోంది.


# యేసు ప్రభు దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో తులతుగాలి ఎ రామసముద్రం మండలం చెంబకురు జియోన్ చర్చిలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలు



**మదనపల్లె, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

యేసు ప్రభు దీవెనలు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో తులతుగాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షించారు. ఆదివారం మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం చెంబకురు జియోన్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్వహకులు, క్రిస్టియన్ మత పెద్దలు, స్థానిక వైసిపి నాయకులు నిస్సార్ అహమ్మద్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. అనంతరం చర్చ ఫాదర్ జాన్ ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం నిస్సార్ అహమ్మద్ మీడియాతో మాట్లాడుతూ యేసు ప్రభువు దీవెనలు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని, సర్వమత సామరస్యం యేసు క్రీస్తు ఆకాంక్ష అని, ప్రజలకు మంచి జరగాలని, కులం ఏదైనా మతం ఏదైనా మనుషులంతా ఒక్కటే అనే భావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పుడే మనిషి జన్మకు సార్థకం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు ఫాస్టర్ జాన్, పాల్ చంద్రశేఖర్, రిచర్డ్, రాజేష్, రఘునాథరెడ్డి, సర్పంచ్ గుత్తా చంద్ర, రవి, ఈశ్వర్ రెడ్డి, శంసీర్, షఫీ, %బా×జ% సీన, విజయ్ రాజు, తిప్పరాజు, బషీర్, జింకల సీన, రాజన్న, నూర్ మొహిద్దీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ స్వాతికి ప్రతిభా పురస్కారం.




**తిరుపతి అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

వే ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగ తిరుపతి మహతి ఆడిటోరియం నందు ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్. స్వాతి చక్రపాణి ని శాలువ మూమెంటూ తో వే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పైడి అంకయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీరాములు,ఎం ఈఓ లలితకుమారి ,డిప్యూటీ సీఈఓ జిల్లా పరిషత్ డా" జి.వెంకటనారాయణ మొదలగు సభ్యులు ఘనంగా సత్కరించారు...ధాత్రీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎనలేనివని ,సమాజసేవ లో స్వాతి ప్రతినిత్యం ప్రజలకోసం ఉంటారని,అలాంటి వారిని సత్కరించి సామాజిక ప్రతిభ పురస్కారాన్ని అందించే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని వే ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్. పైడి అంకయ్య అన్నారు .ఈ సందర్భంగా డాక్టర్. స్వాతిచక్రపాణి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ పురస్కారం నాకు మరింత సామాజిక బాధ్యత నీ పెంచిందని ఆమె అన్నారు.

# గుమ్మడి జయరామిరెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం



**చిత్తూరు అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

ఆధ్యాత్మికవేత్త, వేదాంత ఉపన్యాసకుడు, తెలుగు పండితుడు గుమ్మడి జయరామిరెడ్డికి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. జయరామరెడ్డి ఉపన్యాసాలు సమాజంలో శాంతి, సౌఖ్యాలు నింపడానికి దోహదం చేస్తున్నాయని ... వాటిలో అద్వైతం, తత్వం తద్వారా సమాజంలో సర్వ మానవ సౌభ్రాతృత్వ నెలకొల్పడానికి తోడ్పడుతున్నాయని గ్రహించి జయరామరెడ్డికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఐరాల మండలం మిట్టూరు గ్రామానికి చెందిన జయరామిరెడ్డి నగరంలోని వివిద విద్యాసంస్థల్లో తెలుగు పండితులుగా పని చేశారు. బెంగుళూరు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ తెలుగు పట్టభద్రులయ్యారు. వివిధ సాహితీ సంస్థలు ఆయనకు భాషా భూషణ, ఆధ్యాత్మిక ఉపన్యాస కేసరి మొదలైన బిరుదులిచ్చాయి. జయరామిరెడ్డి గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల చైతన్య సాహితి సంస్థ అధ్యక్షులు రాగూరు నాగిరెడ్డి, హరివిల్లు అధ్యక్షులు హరినాయుడు, శతావధాని ఆముదాల మురళీ, స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ముల్లకంపలతో నిండి ఉన్న చవటపల్లి గ్రామం..!

**పూతలపట్టు అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

చేతులెత్తి మొక్కుతాం మా గ్రామానికి దారి సౌకర్యం కల్పించండి మహాప్రభో అంటూ చవటపల్లి గ్రామస్తులు వేడుకుంటున్నారు పూతలపట్టు మండలం కొత్తకోట పంచాయతీ చవటపల్లి గ్రామం నందు సంవత్సరాలగా రోడ్డు లేకుండా బురదల మాయమైన రోడ్డులోనే నడుచుకుంటూ వెళ్తున్నామని ఈ విషయమై పంచాయతీ సర్పంచ్ గాని కార్యదర్శి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గ్రామస్తులు వేడుకొంటూ ఉన్నారు గత కొంతకాలంగా గ్రామానికి సంబంధించి తాగడానికి నీళ్లు మోటర్ ఉండేది రెండు నెలల క్రితం మోటార్ పనిచేయకపోవడంతో అందుకు వస్తున్న విద్యుత్తు కరెంటు తీగలో షాక్ గురవుతోంది విషయమై ఎన్నోసార్లు చెప్పినప్పటికీ నామ మాత్రమే పనిచేసే వెళ్లిపోవడం జరిగింది పూతలపట్టు తిరుపతి ఆరు రోడ్ల హైవే రోడ్డుకు ఆనుకుని చౌటపల్లి గ్రామం ఉంది ఆ గ్రామంలో సుమారు 30 కుటుంబాలు నివసిస్తూ ఉన్నారు. అయితే ఇంతవరకు ఆ గ్రామానికి సిసి రోడ్లు ఏర్పాటు చేయకపోవడంతో వర్షం వచ్చినప్పుడు బురద రోడ్డుపై నడుచుకుంటూ గ్రామాలకు చేరుతున్నట్లు వాళ్లు ఆపోయారు బురద రోడ్లపై నడవడంతో చిన్న పిల్లలు పెద్దలు తేడా లేకుండా కాళ్లకు పుండ్లు ఏర్పడి ఆసుపత్రిలో పాలైనట్లు వాళ్ళు తెలుపుతున్నారు ఈ విషయమై సంబంధించిన అధికారులకు ఎన్నిసార్లు తెలియపరిచినప్పటికీ వారికి న్యాయం చేయలేదు అని వారు ఆవేదన చెబుతున్నారు ఎన్నికల సమయంలో మాత్రం మా దళితవాడ ప్రజలు గుర్తుకొస్తూ ఉంటారు చెప్పులు అరిగిపోయేంతవరకు తిరిగిన పట్టించుకునే నాథుడే లేదు ఒకరు ఇద్దరు మినహా ఎవరైనా నాయకులను అడిగితే ప్రభుత్వం మారిపోయింది ఇప్పుడు ఏమి చేయలేము మన ప్రభుత్వం వచ్చినప్పుడు చేసుకుందాం లే అంటూ చేతులు దులుపుకుంటూ తప్పించుకుని తిరుగుతూ ఉన్నారు. ప్రభుత్వం ఏదైనా అన్ని గ్రామాలకు న్యాయబద్ధంగా పనులు చేస్తూ ఉంది కానీ మా పంచాయతీలో నాయకులు మాత్రం ప్రభుత్వంపై సాకులు చెప్పి తప్పించుకుని తిరుగుతూ ఉన్నారు ఈరోజు చేస్తాం రేపు చేస్తాం గవర్నమెంట్ ఇప్పుడు మనది కాదు అంటూ ప్రభుత్వం పై నెట్టివేస్తూ వీళ్ళు తప్పించుకుని తిరుగుతున్నారు గవర్నమెంట్ వచ్చి 15 నెలలకు వచ్చింది గత మూడున్నర సంవత్సర కాలంగా ఈనాయకులు మాకు రోడ్డు ఎందుకు వేయలేదని వాళ్ళు గట్టిగా నాయకులని ప్రశ్నిస్తూ ఉన్నారు. ఎక్కడ చూసినా వర్షాలపడి నీళ్లు కుంటలు చెరువులో పొంగిపోతుంటే మా గ్రామంలో తాగడానికి కూడా నీళ్లు కరువైతుంది అని వాళు ళ వాపోతున్నారు గ్రామానికి తాగడానికి వేసిన బోరు మరమ్మత్తుల గురి కావడంతో గ్రామంలోనే కొంతమంది బోర్ రిపేర్ చేసుకోవడం కోసం తల కొంత చందాలు వేసుకుని బోరును రిపేరు చేసుకుని ఉంటుందామని వాళ్ల తెలిపారు గత ఐదు సంవత్సర కాలంగా పంచాయతీ కార్యదర్శిని సర్పంచ్లని మా గ్రామానికి ఏమి చేయలేదని వాళ్ళు ఆవేదన చెందుతూ ఉన్నారు గ్రామం లోని పక్కా గృహాలు కు మొత్తం ముళ్ళు కంపలు అల్లుకుపోవడంతో అసలు కాపురం ముళ్ల పొదల్లో చేయవలసి పరిస్థితి ఏర్పడుతుందని వాళ్ళు ఆవేదన చెందారు రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంపలో వేపుగా పెరిగిపోవడంతో రాత్రి యందు స్కూటర్ల గాని పిల్లల గాని ఆ దారిలో నడిచి వెళ్లడానికి చాలా భయంగా ఉంది దీనికి తోడు వి వర్షాలు అప్పుడప్పుడు కురుస్తుండడంతో ఇరువైపులా కంపలు వేపుగా పెరిగే పోవడంతో పాములు దడదతో నిద్రలేని ఎన్నో రాత్రలు గడిపామని వారు ఆవేదన చెంతతో ఉన్నారు రాత్రులు గడుపుతున్నట్లు వాళ్లు వాపోతున్నారు అధికారులు కూడాపట్టించుకోలేకపోతున్నారు కానీ జిల్లాస్థాయి అధికారులు తిరుపతికి వెళ్లదలచుకుంటే పూతలపట్టు మీదగా ఇట ఆ గ్రామానికి ఆనుకొని ఉన్న ఆరు రోడ్ల పై కొత్తకోట మీదగా వెళ్లవలసి ఉంది అయితే ఏ అధికార కూడా మా గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడనవనం కనిపిస్తూ ఉంది మా గ్రామం అంటే అధికారులకు కూడా ఎందుకు చులకనగా చూస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉంది అసలు చవటపల్లి గ్రామం పోతులపట్టు మండలంలో ఉందా లేదా మాకే అర్థం కాని పరిస్థితిలో ఉన్నామని వాళ్లు వాపోతున్నారు రోడ్డు కానుక ఉన్న గ్రామమే మండల స్థాయి అధికారులకు కనబడకుండా పోతూ ఉందంటే మండలంలోని మారుమూల బ్రతికే గ్రామ ప్రజలు ఎలాంటి బ్రతుకు బ్రతుకుతున్నారు దీన్నిబట్టి అర్థం అవుతోంది ఈ నిర్లక్ష్యం అధికారులుద నాయకుల దా అర్థం కాని అయోమయ పరిస్థితిలో మా గ్రామం నివసిస్తూ ఉందని గ్రామస్తులు పేర్కొంటూ ఉన్నారు అసలు మేము చేసిన తప్పు ఏమిటని వాళ్ళు ప్రశ్నిస్తున్నారు అడిగిన వారికి ఓట్లు వేయడమేనా మా తప్పు ప్రభుత్వంగానే జిల్లా స్థాయి అధికారులు కానీ ఎస్సీ సబ్ ప్లాన్ కింద కొన్ని కోట్ల రూపాయలు విడుదల చేస్తామని అంటున్నారు అయితే మా పంచాయతీకి వచ్చే నిధులు ఏమవుతున్నది పంచాయతీ కార్యదర్శి, కలిసికట్టుగా తింటున్నారా లేదంటే మా గ్రామాన్ని ఎందుకు అభివృద్ధి చేయడమే వాళ్ళు తీవ్రంగా ప్రశ్నిస్తూ ఉన్నారు మండలములో ఏ ప్రభుత్వ కార్యక్రమాలు గాని ఈ ప్రభుత్వంగానే గత ప్రభుత్వంగానే జరిగినప్పుడల్లా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఆ సమావేశానికి హాజరుకావాలని లేదంటే ప్రభుత్వ పరంగా మీరు లబ్ధి పొందుతున్న నిధులు మొత్తం వెనక్కి వెళ్ళిపోతుందని తమను భయపెట్టి సమావేశాలకు తీర తీసుకెళుతున్నారు అక్కడ వీళ్ళేసరికి నీళ్లు బాటిల్ భోజనం ఇచ్చి తరిమేస్తూ ఉన్నారు. అదే మా బతుకు మేము చేస్తున్న జీవనం ఇంత వరకైనా మా పరిస్థితి అభివృద్ధికి మన గ్రామంలో లేదా అంటే వాళ్ళు తీవ్రంగా ఆవేదన పడుతూ ఉన్నారు కొత్తకోట గ్రామపంచాయతీకి వచ్చే నిధులపై జిల్లా యంత్రాంగం పక్కాగా వివరాల్లో సేకరిస్తే గాని వచ్చిన ఆ కోట్ల రూపాయల నిధులు ఏమైందో బట్టబయలయ్యే పరిస్థితి నెలకొని ఉంది ఇప్పటివరకు కొత్తకోట పంచాయతీలో ఏ గ్రామము అభివృద్ధి చెందలేదు కొంతమంది నాయకులు భయపడి బయటకు రావడానికి భయపడుతున్నారు గత ఐదు





సంవత్సరములో కూడా ఇలాంటి పరిస్థితి ఎదుర్కొన్నాము ప్రస్తుత ప్రభుత్వం అన్ని చేస్తామని చెబుతున్నప్పటికీ ఈ ప్రస్తుతమున్న నాయకులు ప్రభుత్వం మనది కాదు ప్రభుత్వ మారిపోయింది ఇప్పుడు మనం ఏమి చేసుకోలేమో మనం ప్రభుత్వం వచ్చినప్పుడు చేసుకుందాం లే అంటూ చేతులు దులుపుకుంటూ తప్పించుకునే తిరుగుతూ ఉండరు జిల్లా స్థాయి అధికారులు యంత్రాంగం పంచాయతీ కి వచ్చే నిధులపై ఆరా తీస్తొ కానీ అసలు నిజం బయటపడే అవకాశం ఉందని ఆ గ్రామస్తులు వాపోతున్నారు విడత పాటు అనేక గ్రామాలు కూడా విలే పరిస్థితి నెలకొనమంది ఈ కొత్తకోట పంచాయతీలో సుమారు 10 గ్రామాలు ఉన్నాయి వాళ్లు ముందుకు వచ్చి చెప్పడానికి అక్కడున్న నాయకులకు భయపడి రాలేకపోతూ బహిరంగ చెప్పుకోలేకచెట్లు వద్ద టీ దుకాణాల వద్ద నిలబడి చెప్పుకుంటున్న సంఘటనలో తెలియ వచ్చింది ఆరు లైన్ల కూడలి రోడ్డుకు ఆనుకుని ఉన్న మా గ్రామం పరిచే ఎలా ఉంటే కొత్తకోట పంచాయతీకి చెందిన ఒక అడవి మార్గమున తిరుమల కొండయ్య గారి పల్లి అనే గ్రామం ఉంది ఆ గ్రామ పరిస్థితి ఏ విధంగా బతుకుతున్నారో జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు అక్కడికెళ్లి చూస్తే గాని వాళ్ళ పరిస్థితి చాలా ఘోరంగా ఉందని వాళ్లు కూడా వాపోతూ ఉన్నారు. కనీసం రేషన్ బియ్యం వేసుకోవాలన్న మూడు కిలోమీటర్ల అడవి మార్గాన ద్వారా మూడు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళుతూ ఉన్నారు. ఇటు వస్తే అడవి మార్గం రావాలి లేదంటే పాకాల మీదగా కొత్తకోటకు చేరుకున్న పరిస్థితి ఉంది, ఇలాంటి పరిస్థితి కొత్తకోట పంచాయతీలో చాలా గ్రామాలు అనుభవిస్తూ ఉన్నారు జిల్లా మండల స్థాయి అధికారులు ఇప్పటికైనా మా కొత్తకోట పంచాయతీలో నివసిస్తున్న దళితవాడపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చూస్తే కానీ మా బతుకులు మీకు అర్థమయ్యే పరిస్థితి ఉందని వారు ఆవేదన చెందుతున్నారు

# షాపింగ్ కాంప్లెక్స్, గెస్ట్ రూమ్స్ శిలాఫలక ఆవిష్కరించిన తుడా చైర్మన్,తుడా చైర్మన్ ను ఘనంగా సన్మానించిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ టీచర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు,తుడా చైర్మన్



**తిరుపతి, అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

సేవలను ప్రశంసించిన స్విమ్స్ డైరెక్టర్, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆర్. వి.కుమార్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,మంత్రి నారా లోకేష్ ,కి ధన్యవాదాలు తెలిపిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి,తిరుపతి నలందా నగర్‌లో నిర్మించిన కొత్త షాపింగ్ కాంప్లెక్స్ మరియు గెస్ట్ రూమ్స్ శిలాఫలక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, టిటిడి ఎక్స్ ఆఫీషియో బోర్డు సభ్యులు శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా, స్విమ్స్ డైరెక్టర్, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.వి. కుమార్ గారు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.తుడా చైర్మన్ ,మాట్లాడుతూ "నేను తుడా చైర్మన్ గా నాలుగు నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేశానని, నలందానగర్ లో ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్, గెస్ట్ రూమ్స్ చుట్టపక్కల ప్రాంత ప్రజలకు, సందర్శకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేశారు.భవిష్యత్తులో తుడా ఉప్పరపల్లి రోడ్, తిరుచానూరు టెంపుల్ రోడ్ మరియు తిరుపతి ఔటర్ రింగ్ రోడ్ వంటి కొత్త ప్రాజెక్టులను రూపొందించడానికి తుడా ప్రణాళికలు చేస్తూ తిరుపతి నగరాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుంది," అన్నారు.కార్యక్రమంలో నలందా నగర్ కాలనీ నివాసులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఊటూరులో వృథా అవుతున్న. నీరు పట్టించుకోని నాయకులు అధికారులు.



**చౌడేపల్లి అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

మండలంలోని పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీ ఊటూరులో తాగునీరు వృథా అవుతున్న ఎవరూ పట్టించుకోలేదు చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారిలో ఊటూరు గ్రామం ఉంది రహదారికి పక్కనే ఓ కొళాయి నుంచి నీరు వృధాగా పోతున్నప్పటికీ అధికారులు గ్రామస్తులు పట్టించుకోకపోవడం గమనార్హం నీరంతా రోడ్డుపై వృధాగా ప్రవహిస్తున్నాయి ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని ఊటూరు గ్రామంలో మంచినీటిని సరఫరా చేసే కొళాయిలను మరమ్మత్తు చేయించాలని పలువురు కోరుతున్నారు.

# నింద్ర మండల కేంద్రంలో స్పైక్ వాలిబాల్ క్లబ్ ప్రారంభం



**పుత్తూరు అక్టోబర్ 12. ( లక్ష్యం న్యూస్)**

టోర్నమెంట్ ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు ప్రారంభించి,క్రీడాకారుల ను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు తోడుగా ఉండి మీ అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మల్లికార్జున్,టోర్నీ నిర్వాహకులు ఎస్.ప్రసాద్ చౌదరి,రాజ్ కుమార్,లోకేష్,దామోదర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆధరాభిమానాలను మరువలేను -మహేష్ నాయుడు

## -యర్రవారిపాలెం లో ఘనంగా జన్మదిన వేడుకలు



**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 12, ( లక్ష్యం న్యూస్)**

మీ ఆధరాభిమానాలను మరువలేనని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు పార్టీ శ్రేణులును ఉద్దేశించి అన్నారు.ఆదివారం ఎర్రావారిపాలెంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర నాయుడు జన్మదిన వేడుకలు కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉదయం 11 గంటలకు బోడెవాండ్లపల్లి శివాలయం దగ్గర పూజకార్యక్రమం నిర్వహించారు , అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి కుటుంభ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలాఆనందంగా ఉందన్నారు . ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవచేయడమే తమకర్తవ్యం అని మహేష్ నాయుడు తెలిపారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO